అనునిత్యం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



1 వరంగల్ హనుమకొండ | జయశంకర్ భూపాలపల్లి జనగామ, మహబూబాబాద్ ములుగు

శనివారం 14.01.2023







అధికారులు అంకితభావంతో పనిచేయాలి

- జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

అధికారులు అంకిత భావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఇల్లంత క్లబ్ హౌస్‌లో జిల్లా అదనపు కలెక్టర్ టీఎస్ దివాకరతో కలిసి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మాదిగ ఉద్యోగుల సంఘం నూతన క్యాలెండర్-2023 ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... సంఘం అనేది ఐక్యతను స్వేచ్ఛ భావాన్ని వ్యక్తీకరించడం, ప్రశ్నించడం అన్నారు. ఆసరా కల్పించడం సమస్యలను పరిష్కరించుకోవడం సంఘం యొక్క బాధ్యత అని వివరించారు. సంఘం తో పాటు బాధ్యతలు, విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఓ సమ్యూల్, డీఎంహెచ్ఓ డి శ్రీరామ్, డిప్యూటీ డీఎంహెచ్ఓ కొమురయ్య సంఘం జిల్లా అధ్యక్షులు వోణపాకల రాజయ్య, ప్రధాన కార్యదర్శి హర్షం స్వామి, కోశాధికారి శనిగరపు భద్రయ్య , రాష్ట్ర నాయకులు కొత్తూరి ప్రభాకర్, వరంగల్ .హనుమకొండ సంఘం బాధ్యులు ఉదయ్, .మంద రాజు, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



తాడిచర్ల ఓసీపీని సందర్శించిన అధికారులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

తాడిచర్ల ఓసీపీని శుక్రవారం స్టార్ రేటింగ్ లెక్కింపు పర్యవేక్షణ అధికారులు సందర్శించారు. 504 బొగ్గు గనులల్లో 2019-20, 2021-22 సంవత్సరాల్లో నాణ్యత ప్రమాణాలు, పర్యవేక్షణ, రక్షణ ప్రమాణాలు అన్నింటిని దృష్టిలో ఉంచుకొని పర్యవేక్షణ అధికారుల బృందం సుబ్రహ్మణ్యం(ఒఎస్డీ సీసీఓ కొత్తగూడెం), నిట్ వరంగల్ ప్రొఫెసర్ చంద్రశేఖర్, జీఎం(సేఫ్టీ) ఎస్ సాంబయ్య, జీఎం(మైన్స్) మోహన్‌రావు, ఎస్ఈ శేషు బాబు సింగరేణి అధికారులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అధికారులు, కార్మి కులు గని లో చేపడుతున్న కార్యక్రమాలు, గనుల్లో రక్షణ సూత్రాలతో కూడిన ప్రమాణాలను అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా గని పరిసరాలను, గనిలో అధికారులు తీసుకుంటున్న చర్యలను అభినందించారు. అనంతరం అధికారులను సన్మానించారు. కార్యక్రమంలో మైన్స్ ఏజెంట్ బాలరాజు, ఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్, సీనియర్ జనరల్ మేనేజర్ చంద్రమౌళి,మేనేజర్ మూర్తి, సేఫ్టీ అధికారి సురేష్ బాబు, సరోతం. కిషన్ తదితరులు పాల్గొన్నారు.



గొత్తి కోయలగూడెంలో వైద్య శిబిరం

నవతెలంగాణ-ములుగు

వెంకటాపూర్ మండల కేంద్రానికి సుమారు పది కిలోమీటర్ల దూరంలో ఉన్న గొత్తికోయిల గూడెం తొర్రి చింతలపాడులో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గూడెంలోని 55 మందికి వైద్య పరీక్షలు, 24 మందికి రక్త పరీక్షలను నిర్వహించారు. అవసరమైన వారందరికీ మందులను అందజేశారు. వారితోపాటు నలుగురు పిల్లలకు రొటీన్ ఇమ్యునైజేషన్ (టీకాలు), ఇద్దరు గర్భిణులను పరీక్షించి పలు జాగ్రత్తలను డాక్టర్ అనిత వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. ట్రైబల్ ఏరియాలో మలేరియా, డెంగ్యూ, డయేరియా వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలకుండా వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన రక్త నమూనాలను పరీక్షించి, వారికి మందులను ఉచితంగా అందజేస్తున్నామన్నారు. అత్యవసర సమయంలో వైద్య సహాయం కోసం స్థానిక వైద్య సిబ్బందికి సమాచారం అందిస్తే వైద్య చికిత్స అందిస్తారని అన్నారు. చిన్న చిన్న అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తే రక్త పరీక్షలు నిర్వహించి మందులను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సదానందం, పిహెచ్ఎన్ శోభ, ఎల్‌టి కృష్ణ, హెల్త్ అసిస్టెంట్ వెంకటరెడ్డి, ఏఎన్ఎంలు స్వప్న, కనకలక్ష్మి,, ఆశా కార్యకర్తలు సరోజన, మాధవి, సౌజన్య, శోభ, కవిత, సంపూర్ణ , ఇందిర తదితరులు పాల్గొన్నారు.



ప్రజా ఉద్యమాలు నిర్మించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రజా సమస్యల పరిష్కారం కొరకు బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మించాలని సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పస్రాలో పార్టీ మండల కమిటీ సమావేశం సోమ మల్లారెడ్డి అధ్యక్షతన జరిగింది. తుమ్మల వెంకటరెడ్డి హాజరై మాట్లాడుతూ ములుగు జిల్లాలో పోడు భూములకు 34వేలమంది 93వేల ఎకరాలకు దరఖాస్తు పెట్టుకుంటే ప్రభుత్వం కేవలం 2300 దరఖాస్తులు ఆమోదించిందని, 32వేల దరఖాస్తులు తిరస్కరించిందన్నారు. జిల్లాలో గిరిజనేతరులకు ఏ ఒక్కరికి కూడా హక్కు పత్రం అందించలేదన్నారు. కాస్తులో ఉన్న పోడు సాగుదారులందరిక హక్కులు కల్పిస్తానని సంవత్సరం నుండి హడావుడి చేసి ఎవరికి హక్కు పత్రాలు ఇవ్వలేదన్నారు. అర్హులందరికి హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, గోదావరి ములుగు జిల్లా నుండి ప్రవహిస్తున్నా జిల్లా లో గోదావరి నీరు ఒక్క రామప్ప మినహా ఏ ఒక్క మండలానికి నీరు అందించలేదన్నారు. వాజేడు మండలంలో గుండ్ల వాగు, మోడీ కుంట ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రభుత్వం ప్రాజెక్టులకు నిధులు కేటాయించకుండా జిల్లా రైతుల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నదన్నారు. వెంటనే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకు భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేయాలని పిలుపునిచ్చారు. లక్నవరం, గుండ్లవాగు కాలువలు సక్రమంగా లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, మరమ్మతు పనులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తీగల ఆగిరెడ్డి, గోది రాజేష్, క్యాతం సూర్య నారాయణ, సప్పిడి యాదిరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ కుట్టెం కృష్ణారావు, అంబాల మురళి, చంద్రారెడ్డి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి గడ్డ చరిత్రకు పూర్వ వైభవం తెస్తా..

- పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ - రాయపర్తి



మహా కవి బొందెర పోతన.. పాలకుర్తి సోమ నాథుడు.. రామాయణ నిర్మాత వాల్మీకి వంటి గొప్ప కవులు నడయాడిన పాలకుర్తి గడ్డకు పూర్వ వైభవం తెస్తా అని పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వ్యాఖ్యానించారు. శుక్రవారం మండలంలోని కష్టపురం క్రాస్ విఆర్ గార్డెన్ లో మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి అధ్యక్ష తన బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఖమ్మంలో నిర్వహించే మహాసభకు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని కోరారు. దేశ నలుమూలల నుండి వచ్చే నాయకులకు బిఆర్ఎస్ పార్టీ బలోపేతాన్ని చూపెట్టాలని తెలిపారు. కెసిఆర్ నాయకత్వంలో కులవత్తులకు పూర్వ వైభవం వచ్చిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో మహిళా సాధికారత పరిఢవిల్లుతుంది అని పేర్కొన్నారు. పల్లె ప్రగతిలో భాగంగా తెలంగాణలోని గ్రామాలు దేశంలో ఎక్కడా లేని విధంగా అన్ని విధాల ప్రగతి సాధించి దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి అన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతి, సాధించిన విజయాలు ఎన్నో కళ్లముందు సాక్షాత్కరిస్తున్నాయని వ్యాఖ్యానించారు. ప్రతీ విషయంలో తెలంగాణ రాష్ట్రం అవతరించే నాటికి, నేటి స్థితిగతులకు అసలు పోలికే లేదన్నది జగమెరిగిన సత్యం అని స్పష్టం చేశారు. ఆర్థికవద్ధిలో, తలసరి ఆదాయం పెరుగుదలలో, విద్యుత్తు సరఫరాలో, తాగునీరు సాగునీటి సదుపాయంలో, ప్రజా సంక్షేమం లో, పారిశ్రామిక ఐటి రంగాల ప్రగతిలో ఇలా అనేక రంగాలలో తెలంగాణ రాష్ట్రం దేశానికే తలమాని కంగా నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు నరసింహ నాయక్, రైతుబంధు మండల కోఆర్డినేటర్ సురేందర్ రావు, పార్టీ ఉపాధ్యక్షులు ఎండి నాయిమ్, గబ్బేట బాబు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గారె నర్సయ్య, బిసి సెల్ మండల అధ్యక్షుడు కాశీ, ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు జాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

మినీ మేడారం జాతర సౌకర్యాల కల్పనలో ప్రభుత్వం విఫలం

- ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క
- ఇప్పటినుండి వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించాలి
- మేడారంలో విస్తత పర్యటన

నవతెలంగాణ-తాడ్వాయి





వచ్చే ఏడాది ఫిబ్రవరి 1 నుంచి 4 వరకు జరుగే మినీ మేడారం జాతర సౌకర్యాల కల్పనలో ప్రభుత్వం విఫలమైందని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. శుక్రవారం మండలంలోని మేడారం జంపన్న వాగు, ఆర్టీసీ బస్టాండు, చిలకలగుట్ట రద్దీగా ఉండే, తదితర పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం వన దేవతలను దర్శించుకుని విలేకరులతో మాట్లాడారు. మినీ మేడారం జాతర ఇంకా 17 రోజులే ఉన్నా అధికారులు, ఇప్పటికీ పనులే మొదలు పెట్టకపోవడం, సౌకర్యాలు కల్పించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. మినీ మేడారం జాతరకు నెల రోజుల ముందు నుండే భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారని అన్నారు. జంపన్న వాగు వద్ద మహిళలకు దుస్తులు మార్చుకునే గదులు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన చెందారు. తాగునీటి సౌకర్యాలు లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారని, గద్దెల ప్రాంగణంలో పరిశుభ్రత లోపించిందని అన్నారు. గద్దెల వద్ద చలువ పందిల్లు లేక, భక్తులు ఎండలకు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అనంతరం ఎండోమెంట్ ఈవో రాజేంద్రంతో చర్చించారు. ఎండోమెంట్ వారు భక్తులకు ఏర్పాట్లు ఎప్పుడు పూర్తి చేస్తారని మండిపడ్డారు. జాతరకు ముందు 15 రోజులు, జాతర అనంతరం 15 రోజులు సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. మినీ జాతరకు నిరంతర విద్యుత్తు, పారిశుద్ధ్యం, తాగునీటి సౌకర్యం, వైద్య సదుపాయం, రవాణా సౌకర్యాలు ఇప్పటినుండే కల్పించాలని తెలిపారు. నెల రోజుల నుండి భక్తుల రద్దీ పెరిగిందని అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమని ధ్వజమెత్తారు. భక్తులు వనదేవతల దర్శనానికి వచ్చి అరకొర సౌకర్యాలతో నానా ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికైనా అధికారులు స్పందించి సకల సౌకర్యాలు కల్పించాలన్నారు. అనంతరం ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క థర్డ్ వైస్ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అర్రెం లచ్చు పటేల్ నాయకుల 2023 నూతన క్యాలెండర్లను ఆవిష్కరించారు. అనంతరం వనదేవతలను దర్శించుకోవడానికి వచ్చిన కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ మండలం విద్యార్థులతో మాట్లాడారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. మొదట ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి వనదేవతలను దర్శించుకున్నారు. ఎండోమెంట్ అధికారులు పూజారులు ఆలయ సాంప్రదాయాల ప్రకారం డోలు వాయిద్యాలతో స్వాగతం పలికారు. సమ్మక్క సారలమ్మ పగిడిద్దరాజు గోవిందరాజు వనదేవతలకు ఇష్టమైన పసుపు కుంకుమ చీరే సారే సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాలపు అనంతరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్, తాడ్వాయి సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, సహకార సంఘం మాజీ అధ్యక్షులు పాక సాంబయ్య పీఏసీఎస్ డైరెక్టర్ లు యానాల సిద్ది రెడ్డి, రంగరబోయిన జగన్, యాషాడపు మల్లన్న, బీరెల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్ర కోళ్ల తిరుపతి, నాయకులు పీరిల వెంకన్న, శనగరపు చిరంజీవి, చర్ప రవీందర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఐఐటీ, మెడికల్ కోచింగ్‌లో దేశంలోనే అగ్రగామి విద్యాసంస్థ మోషన్ కాలేజీ

- కేయూ వీసీ తాటికొండ రమేష్

నవతెలంగాణ- హన్మకొండ



ఐఐటీ మెడికల్ కోచింగ్ విద్యాసంస్థల్లో దేశం లోనే అగ్రగామి మోషన్ విద్యాసంస్థ అని కాకతీయ యూనివర్సిటీ(కేయూ) వీసీ తాటికొండ రమేష్ అన్నారు. శుక్రవారం హన్మకొండ నక్కలగుట్ట కాక తీయ హరిత హెూటల్‌లో మోషన్ కాలేజీ టాలెంట్ టెస్ట్ లో మెరిట్ సాధించిన విద్యార్థులకు అవార్డ్స్, మెమంటో, స్కాలర్షిప్ అందజేశారు. సంస్థ మేనేజర్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిధిగా రమేష్ హాజరై మాట్లాడారు. ఐఐటీ మెడికల్ కోచింగ్ కు దేశంలోనే అగ్రగామి విద్యాసంస్థ అయినా రాజస్థాన్ కోటాకు సంబంధించిన మోషన్ ఐఐటీ, నీట్ కాలేజీ వరంగల్ లో స్థాపించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మోషన్ కాలేజీ వారు నిర్వ హించిన టాలెంట్ టెస్టులో మొదటి పది ర్యాంకులు సాధించిన విద్యార్థులకు రూ.10 లక్షల స్కాలర్షిప్ అందివ్వడం, టాలెంట్ పరీక్ష వ్రాసిన విద్యార్థు లందరికీ ఫీజులో 30శాతం రాయితీ ఇవ్వడం గర్విం చదగ్గ విషయమన్నారు. అనంతరం ఐఐటీ, మెడికల్ కాలేజీలో సీట్లు పొందే అంశంపై కాకతీయ మెడి కల్ కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ బైరి లక్ష్మీనారాయణ, ఆర్ఇసి ప్రొఫెసర్ సతీష్ బాబు వివరించారు. ఈ కార్యక్రమంలో మోషన్ కాలేజీ బ్రాంచ్ మేనేజర్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ చిర్ర గణేష్, ట్రస్మ వరంగల్ జిల్లా అధ్యక్షులు రమేష్ రావ్, ట్రస్మ వరంగల్ బాధ్యులు సంగ వెంకట్రాజం, తదితరులు పాల్గొన్నారు.

బడిలో ఉండాల్సిన బాల్యాన్ని పనిలో ఉంచకూడదు

- జిల్లా సంక్షేమ అధికారిణి ప్రేమలత
- పిల్లలను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరం
- సహాయ కార్మిక అధికారి వినోద

నవతెలంగాణ-వెంకటాపురం



బడిలో ఉండాల్సిన బాల్యాన్ని పనిలో ఉండకుండా చూడాల్సిన బాధ్యత అంద రిపై ఉందని జిల్లా సంక్షేమ అధికారి ఈపీ ప్రేమలత సూచించారు. శుక్రవారం వెంకటాపురం మండలంలోని పాత్రాపురం, ఆలుబాక వ్యవసాయ క్లస్టర్ల పరిధి రైతులకు బాల కార్మిక నిషేధం, క్రమబద్దీకరణ సవరణ చట్టం-2016 పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రేమలత మాట్లాడుతూ...ఆపరేషన్ స్మైల్‌లో భాగంగా బాల కార్మికులను గుర్తించి వారిని తిరిగి బడిలో చేర్పిస్తున్నట్టు తెలిపారు. బడీడు పిల్లలను పనిలో పెట్టుకుంటే కేసులు నమోదు చేస్తామని అన్నారు. మండలంలో ముఖ్యంగా మిర్చి తోటల్లో ఎక్కువగా బాల కార్మికులు ఉన్నట్లు తెలిసిందని, మిర్చి సాగు రైతులు అందరూ 18 సంవ త్సరాలలోపు పిల్లలను పనుల్లో పెట్టుకుంటే కేసులు నమోదు చేస్తామన్నారు. చత్తీస్‌ఘడ్ నుండి తీసుకొచ్చిన కూలీల్లో బాలలు ఉండకుండా రైతులు జాగ్రత్త పడాలని సూచించారు. వలస వచ్చిన కూలీల్లో ఆరు సంవత్సరాలలోపు పిల్లలు ఉంటే వారిని స్థానిక అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేయించాలన్నారు. ఏడు సంత్సరాల పై బడిన వారుంటే వారిని అక్కడ ఉన్నన్ని రోజులు స్థానిక పాఠశా లకు వెళ్లేలా చూడాలని అన్నారు. అనంతరం జిల్లా సహాయ కార్మిక అధికారి వీ. వినోద మాట్లాడుతూ బాలలతో ఎట్టి పరిస్థితుల్లో పనులు చేయించరాదని అన్నా రు. కేంద్ర ప్రభుత్వం అసంఘటిత రంగం కార్మికులు ఈ- శ్రమ్ కార్డు కొరకు నమోదు చేసుకుంటే ప్రమాదానికి గురై మరణం చెందితే రూ.2 లక్షలు భీమా శాశ్వత వైకల్యం చెందితే రూ.లక్ష బీమా అందిస్తుందన్నారు. ఈ- శ్రమ్ కార్డు కోసం అర్హులందరు నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ అధికారి హనుమంత రావు, జిల్లా చైల్డ్ లేబర్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బీ. ప్రణయ్ , బాలల పరిరక్షణ అధికారి ఓంకార్,ఆలుబాక సర్పంచ్ పూ జారీ ఆదిలక్ష్మి, పాత్రపురం సర్పంచ్ కష్టార్జునరావు, రామచంద్రాపురం సర్పంచ్ అట్టం సత్యనారాయణ, మొర్రవానిగుడెం ఎంపీటీసీ మర్రం సాంబశివరావు, రైతు సంఘం అధ్యక్షులు మురళి, ఆలుబాక ఉపసర్పంచ్ సమ్మక్క, పరిరక్షణ అధికారి హరికృష్ణ, శ్యామ్ సమార్, ప్రియాంక, చైల్డ్ లైన్ టీం సభ్యుడు సుదర్శన్, కార్యదర్శులు జనార్ధన్, కోటేశ్వరరావు, కాఫెడ్ ఇంచార్జి హనుమంతు, పాల్గొన్నారు.

పండుగ పూట పస్తులతో కార్మికుల ఎదురుచూపులు

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ



ఆయా హాస్టల్లో పనిచేస్తున్న దినసరి ఉద్యోగులకు నిలిచిపోయిన వేతనాలను చెల్లించాలనీ సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ డిమాండ్ చేశారు. ఐటీడీఏ పరిధిలోని గిరిజన హాస్టల్ పాఠశాలల్లో పని చేస్తున్న దినసరి ఉద్యోగులు చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి నాలుగో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా రాజేందర్ హాజరై సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం రాజేందర్ మాట్లాడుతూ 22 నెలలుగా వేతనాలు నిలిపివేస్తే కార్మికుల జీవితాలు ఎలా గడుస్తాయని, వారి అవసరాలు ఎలా తీరుతాయని ప్రశ్నించారు. అధికారులు ఒక్క నెల ఆలస్యమైతేనే జీతం కోసం ఎదురు చూస్తూ ఉంటారని ఉన్నతాధికారులకు సమాచారాన్ని పలుమార్లు చేరవేస్తారని అలాంటిది కార్మికుల ఆలోచన అధికారులకు పట్టదా అని ఆవేదన వ్యక్తం చేశారు. అవుట్ సోర్సింగ్ కార్మికుల పిఎఫ్ అకౌంట్‌లో జీఎంఎస్ అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ వాళ్ళు వర్కర్స్ అకౌంట్‌లలో జమ చేస్తే పిఎఫ్ డబ్బులు వెంటనే ఇవ్వాలన్నారు. లేదంటే కాంట్రాక్టర్ వారి పిఎఫ్ డబ్బులు సైతం కాజేసినట్టే అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పీఎంహెచ్ హాస్టల్ వర్కర్లు 400 లోపు మాత్రమే ఉన్నారని వారికి వేతనాలు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవా అని ప్రశ్నించారు. 22 నెలలుగా వేతనాలు ఇవ్వకుండా వర్కర్లను శ్రమదోపిడి గురి చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే చాలామంది వర్కర్లు అప్పుల పాలై కుటుంబం గడువని పరిస్థితి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సులోచన, సుగుణ, పద్మ, నారాయణ ,స్వరూప, నీలయ్య, రమణ, అంకుశ,శాంత తదితరులు పాల్గొన్నారు.

అద్భుత కళాఖండం కోటగుళ్ళు

- అమెరికా దక్కన్ హెరిటేజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు హెలెన్ పిలాన్

నవతెలంగాణ-గణపురం

కాకతీయ నిర్మించిన అద్భుత కళాఖండం కోటగుళ్ళ ఆలయ సముదాయాలని అమెరికా న్యూయార్క్ లోని దక్కన్ హెరిటేజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు హెలెన్ పిలాన్ అన్నారు శుక్రవారం కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లను పురావస్తు శాఖ పరిశోధకులు స్థపతి ఫ్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈవో డాక్టర్ ఈమని శివ నాగిరెడ్డి ఆధ్వర్యంలో అమెరికన్ ఫౌండేషన్ బృందం సందర్శించారు. ఈ సందర్భంగా శివ నాగిరెడ్డి అమెరికన్ బందానికి కోటగుళ్ల విశిష్టతను ఆలయ ప్రత్యేకతలను వివరించారు.ఆలయ శిల్ప సంపదను తిలకించిన అమెరికన్ దేశస్థుల బృందం మంత్రముగ్ధులయ్యారు ప్రతి శిల్పాన్ని తమకేమరాల్లో వీడియోలు ఫోటోలు చిత్రీకరించుకున్నారు. ఆలయాన్ని సందర్శించిన వారిలో ఏలెనా వెర్నర్, ప్రొఫెసర్ మోళి ఐట్కేన్ లతోపాటు మరో ఆరుగురు సభ్యులు ఉన్నారు.



నామరూపాలు మారిపోయిన మేడి చెట్టు

నవతెలంగాణ-మహదేవపూర్

మండల పరిధి మేడిగడ్డ గ్రామంలో శ్రీ కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ బ్యారేజ్ నిర్మించిన విషయం విధితమే. బ్యారుజ్ నిర్మాణంతో ప్రస్తుతం గ్రామంలోని మేడి చెట్టు నామరూపాలు లేకుండా పోయింది. దీనిని చూసిన స్థానిక ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

నేటి నుంచి వ్యవసాయ మార్కెట్‌కు సెలవులు

నవతెలంగాణ-జనగామ

సంక్రాంత్రి పండుగను పురస్కరించుకొని జనగామ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కు నేటి నుండి మూడు రోజులు సెలవు ప్రకటించినట్లు జేఎంసీ సెక్రెటరీ జీవన్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 14వ తేదీన భోగి, 15న సంక్రాంతి, 16న కనుము సందర్భంగా ఈ సెలవులు ప్రకటించినట్లు తెలిపారు. తిరిగి 17వ తేదీ మంగళవారం వ్యవసాయ మార్కెట్ యధావిధిగా పని చేయనున్నట్లు తెలిపారు. మూడు రోజులు వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు ఎలాంటి ఉత్పత్తులు అమ్మడానికి తీసుకురావద్దని సూచించారు. ఈ విషయాన్ని రైతు సోదరులు గమనించగలరని కోరారు.



ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా/ఎన్జీఓస్ కాలనీ

హనుమకొండ సమ్మయ్యనగర్‌లో సీఐటీయూ, కెవిపిఎస్,ఐద్వా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ముగ్గులు, షటిల్ పోటీలు నిర్వహించారు. సమ్మయ్యనగర్‌లో 21 మంది, గోపాల్‌పూర్‌లో పదిమంది పాల్గొని ముగ్గులు వేశారు. అనంతరం 20 కాలనీల అభివృద్ధి కమిటీ జేఏసీ నాయకుడు డాక్టర్ నల్లాని శ్రీనివాస్ కన్వీనర్‌గా, దయాకర్, ప్రభు ముగ్గుల పోటీల పరిశీలకులుగా వ్యవహరించారు. ఐద్వా మాజీ నగర కార్యదర్శి అరికాల రాణి, ప్రస్తుత ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుప్రభా, టి ఉప్పలయ్య, ఎం చుక్కయ్య జిల్లా కార్యదర్శి వీరన్న, ఐద్వా జిలా అధ్యక్షురాలు జయశ్రీ, కొమురెల్లి, తవటం పెద్ద వెంకటయ్య పాల్గొని పరిశీలించారు. ఈనెల 26న సమ్మయ్య నగర్ 100 ఫీట్ రోడ్డుపై నిర్వహించే బహిరంగ సభలో బహుమతుల ప్రదానం ఉంటుందన్నారు. బహిరంగ సభకు చీఫ్‌విప్ వినయ్ భాస్కర్ హాజరవుతున్నట్టు తెలిపారు.

మహాదేవపూర్ వాసికి జాతీయ స్థాయి ఫోటోగ్రఫీలో మరో అవార్డు

నవతెలంగాణ-మహాదేవపూర్



మహాదేవపూర్ గ్రామవాసి, ఫొటోగ్రాఫర్ పంతకాని రాజుకు ఫోటోగ్రఫీ కళలో జాతీయస్థాయి అవార్డు దక్కింది. జనవరి7 నుండి మూడు రోజుల పాటు నిర్వహించిన వర్క్ షాప్‌లో ఐదో స్థానం దక్కించుకుని నిర్వాహకులు ఉస్సేన్ ఖాన్ చేతుల మీదుగా ఉత్తమ చిత్రం అవార్డు పొందారు. ఒరిస్సా మల్కాన్ గిరి జిల్లా గోవిన్ పల్లి తాలూకాలోని బోండా గిరిజనుల జీవనశైలిపై మోనో క్రోమ్ విభాగంలో ఈ అవార్డు దక్కడం విశేషం. నిష్ణాతులైన ఫోటోగ్రాఫర్లతో, గిరిజ నులతో ప్రకృతి సోయగాలు,ఎత్తైన కొండల్లోని దట్టమైన అరణ్యాల మధ్యలో కలిసి పనిచేయడం సంతృప్తినిచ్చిందని పంతకాని రాజు అన్నారు.

మున్షీల భర్తీకి రాత పరీక్ష

నవతెలంగాణ- కోల్‌బెల్ట్



భూపాలపల్లి ఏరియాలో ఖాళీగా ఉన్న మూడు మున్షీల భర్తీకి శుక్రవారం జయశంకర్ జిల్లా కేంద్రంలోని సింగరేణి గ్రూప్ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ (జివిటిసి) కార్యాలయంలో ఎస్ ఓ టు జీఎం వెంకటయ్య అధ్యక్షతన రాత పరీక్షలు నిర్వహించారు. పరీక్షకు ఏరియా లెవెల్ నుండి నలుగురు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా ముగ్గురు అభ్యర్థుల పరీక్షకు హాజరయ్యారు. అభ్యర్థుల ఎంపిక పరీక్షకు కమిటీ చైర్మన్‌గా ఎస్ ఓ టు జిఎం వెంకటయ్య, కమిటీ మెంబర్స్‌గా ఏజీఎం ఎస్ రామలింగం, పర్సనల్ మేనేజర్ శివకేశరావు, జీవి టిసి మేనేజర్ పాఠక్ వ్యవహరించారని ఏరియా అధికార ప్రతినిధి తుకారం తెలిపారు.

సింగరేణి క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- కోల్ బెల్ట్



జయశంకర్ జిల్లా కేంద్రంలోని సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయంలో శుక్రవారం ఏరియా జీఎం బళ్ళారి శ్రీనివాసరావు అధికారులతో కలిసి సింగరేణి క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీయం శ్రీనివాసరావు మాట్లాడుతూ సింగరేణి సంస్థ కార్మికుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడు తున్నదని వివరించారు. ఉద్యోగులంతా సమిష్టిగా కృషి చేసి కంపెనీ నిర్దేశించిన లక్ష్యాలను ఛేదించడంలో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం హాజ రైన అధికారులకు, ఉద్యోగులకు క్యాలెండర్ అందించి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జిఎం వెంకటయ్య ఏజిఎంలు ఎన్. రామలింగం, ఎస్. జోతి, ఏరియా అధికార ప్రతినిధి తుకారం, పర్సనల్ మేనేజర్ శివ కేశవరావు, సీనియర్ పిఒలు శ్యాం ప్రసాద్, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనను పెంపొందించాలి

పాస్టర్ డాక్టర్ ఓని సేమస్

నవతెలంగాణ-గోవిందరావుపేట





ప్రజలు చెడును పారదోలి ఆధ్యాత్మిక చింతనను పెంపొందించాలని ములుగు జిల్లా పాస్టర్ల సంఘం గౌరవ అధ్యక్షులు పాస్టర్ డాక్టర్ ఓని సేమస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ములుగు జిల్లా పాస్టర్ల సంఘం ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. నూతన కార్యవర్గంలో డాక్టర్ ఓని సీమస్ గౌరవ అధ్యక్షులుగాను పాస్టర్ జాన్ విక్టరీ కట్టి ప్రెసిడెంట్ గాను రవి ఐసయ్య జనరల్ సెక్రెటరీ లూకా రాజు ట్రెజరర్ సలహాదారులుగా పాస్టర్లు యోహాను శ్రీనివాస్ ప్రభు చిత్తములను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు ఓని సీమస్ మాట్లాడుతూ ఈ ఎన్నిక మూడు సంవత్సరాల పాటు కొనసాగుతుందని అన్నారు మండలంలోని 9 మండ లాలకు చెందిన పాస్టర్లు ఈ ఎన్నికల కార్యక్రమంలో పాల్గొన్నారు. నూతన కార్యవర్గం ప్రజల్లో ఆధ్యాత్మిక చింతనను పెంపొందించడంతోపాటు అనేక సామాజిక కార్యక్రమాలను నిర్వహించాలని కోరుతున్నట్లు తెలిపారు.

అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక





అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందుతోంది

- జీఎంఆర్ఎం ట్రస్ట్ సేవలు ప్రతి ఇంటికి అందేలా కృషి చేస్తాం...
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి...
- నియోజకవర్గ అభివృద్దే ఎమ్మెల్యే లక్ష్యం
- వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి
- జీఎంఆర్ ట్రస్టు సేవలు ప్రజల్లోకి తీసుకెళ్తాం.
- జీఎంఆర్ఎం ట్రస్ట్ జనరల్ సెక్రటరీ గండ్ర గౌతంరెడ్డి







నవతెలంగాణ-భూపాలపల్లి

సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతోందని, తన తండ్రి గండ్ర మోహన్‌రెడ్డి పేరుపై ఏర్పాటు చేసిన గండ్రమోహన్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ (జీఎంఆర్ఎం) సవలు భూపాలపల్లి నియోజకవర్గంలోని ప్రతి ఇంటింటికి అందిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం జీఎంఆర్ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన భూపాలపల్లి నియోజకవర్గ స్థాయి మెగా ముగ్గుల పోటీల కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జెడ్పీ చైర్ పర్సన్, జీఎంఆర్ఎం ట్రస్ట్ జనరల్ సెక్రటరీ గండ్ర గౌతమ్ రెడ్డిలు ముఖ్య అతిథిగా హజరై, జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను భావి తరాలకు తెలియజేసే అత్యంత పెద్ద పండుగ సంక్రాంతి అన్నారు. నాటి సాంప్రదాయాలు కనుమరుగవుతున్నాయని, నేటి మహిళలు కూడ వాకిళ్లలో రంగురంగుల ముగ్గులు వేసి తెలుగు సంస్కృతి, సాంప్రదాయన్ని భావి తరాలకు తెలియజేయాలన్నారు. రాష్ట్రం రాకముందు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అనేక సమస్యలతో ఉండేదని, నేడు సీఎం కేసీఆర్ పాలనలో జిల్లాలో విద్య వైద్య రంగాలతో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. జీఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా జిల్లాలో ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని, ముస్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలుచేపడతామన్నారు. నేడు జిల్లా కేంద్రంలోని రామాలయంలో నిర్వహించే గోదారంగనాధుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

అనంతరం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి మాట్లాడారు. భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధే ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి లక్ష్యమని అన్నారు. మహిళల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకే మెగా ముగ్గుల పోటీలు నిర్వహించామన్నారు. దేశంలో పురోగతి సాధించేందకు బీఆర్ఎస్ నాయకులంతా కుటుంబంలా కలిసి కట్టుగా పని చేయాలన్నారు. ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉండేందకు ఏటా మారథాన్ రన్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సంవత్సరం కూడా ఫిబ్రవరి చివరి వారంలో లేదా మార్చి మొదటి వారంలో జిల్లా కేంద్రంలో మారథాన్ రన్ నిర్వహిస్తామన్నారు. ప్రతి పక్షాలు ఇండ్లు ఇప్పిస్తామని దొంగ మాటలు మాట్లాడుతున్నారని, ప్రజలు వారి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. అనంతరం జీఎంఆర్ఎం ట్రస్ట్ జనరల్ సెక్రటరీ గండ్ర గౌతంరెడ్డి మాట్లాడారు. జీఎంఆర్ఎం ట్రస్ట్ సేవలు ప్రజల్లోకి తీసుకెళ్తామని అన్నారు. ట్రస్ట్ చేపడుతున్న సేవలను చూస్తే ప్రతి పక్షాలకు ఒంట్లో వణుకు పుడుతున్నదని అన్నారు. భూపాలపల్లి ట్రస్ట్ ద్వారా మారథాన్ రన్, ఫిజికల్ ఫిట్నెస్ శిక్షణ, అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని, ముస్ముందు రోజుల్లో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడతామన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కృష్ణకాలనీకి చెందిన రాయుడు శ్రీనివాస్ అంబేద్కర్ స్టేడియంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల పథకాల ఫ్లెక్సీలో సీఎం కేసీఆర్ ముఖచిత్రం ఆకర్షణగా నిలిచింది. జీఎంఆర్ఎం ట్రస్ట్ ఆద్వర్యంలో నిర్వహించిన మెగా ముగ్గుల పోటీలలో 700 మంది మహిళలు హజరయ్యారు. ముగ్గులతోఅంబేద్కర్ స్టేడియం రకరకాల రంగులతో కళకలలాడింది. ఈ సందర్భంగా కళకారులు ఓనపాకల కుమార్ బృందం చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు ఎమ్మెల్యే మాతృమూర్తి గండ్ర సుశీలమ్మతో కలిసి నగదు బహుమతులు అందించారు. పోటీల్లోపాల్గొన్న మహిళలందరికి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరాణి సిద్దు, మున్సిపల్ వైస్ చైర్మెన్ కొత్త హరిబాబు, జిల్లా పరిషత్ వైస్ చైర్పర్సన్ కళ్లెపు శోభ రఘుపతిరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ బుర్ర రమేష్, ఎంపీపీ మండల లావణ్య విద్యాసాగర్ రెడ్డి, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, రూరల్ అధ్యక్షులు పిన్ రెడ్డి రాజీరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గండ్ర హరీష్ రెడ్డి, టేకుమట్ల జెడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి, రేగొండ ఎంపీపీ పున్నం లక్ష్మీ, బీఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఐటీడీఏ జాబ్‌మేళా

- 1100 ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గిరిజన యువతీ యువకులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఐటీడీఏ ఆధ్వర్యంలో ఈనెల 21న ములుగు జిల్లాలోని జాకారం యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో జాబ్‌మేళా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఐటీడీఏ పీఓ అంకిత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాబ్ మేళాలో 15 కంపెనీ ప్రతినిధులు పాల్గొని సుమారు 1100 ఉద్యోగాలకు అవకాశం కల్పిస్తున్నారని పీఓ తెలిపారు. విద్యార్హత 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఐటీఐ, డిప్లొమా, బీఫార్మసి, ఎంపీ ఫార్మసి, డీ ఫార్మసి, ఎంబీఏ, బిటెక్ చదివిన విద్యార్థులు వారి అర్హత పత్రాలతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. వారికి విద్యార్హత అనుగుణంగా ఉద్యోగాలు వస్తాయన్నారు. 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు లోపు ఉండాలన్నారు. బయోడేటా, విద్యార్హత జిరాక్స్‌లుతో శనివారం 10 గంల వరకు జాకారం వైటీసీకి హాజరు కావాలని పీఓ తెలిపారు.



ఆలయ వంటగది నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-గణపురం

మండలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో వంటగది నిర్మాణానికి రూ.లక్ష10వేల విరాళం అందినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. తాళ్లపల్లి రాజన్న దంపతులు రూ.50116, లిగంపెల్లి లక్ష్మి పాపారావు రూ.50116, దూడపక శంకర్ దంపతులు రూ.10016, మోటపోతుల శంకర్ రూ.6016, లక్కం చంద్రయ్య జ్ఞాపకార్థం వారి కుమార్తె తోట సరిత ప్రవీణ్ రూ.5016 ఆలయ కమిటీకీ శుక్రవారం అందచేసారు

మనస్థాపానికి గురై వద్దుడి ఆత్మహత్య

నవతెలంగాణ-మంగపేట

భార్య వియోగంతో పాటు అనారోగ్యం కారణంగా మనస్థానికి గురై వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగపేటలో చోటుచేసుకుంది. శుక్రవారం ఎస్సై తాహిర్ బాబా తెలిపిన వివరాల ప్రకారం... మండలానికి చెందిన వృద్ధుడు బండపెల్లి సత్తయ్య(78) భార్య రెండేళ్ల క్రితం చనిపోయింది. సత్తయ్యకు షుగర్, బీపీ బారిన పడి కొంత కాలంగా ఇబ్బంది పడుతున్నాడు. ఈక్రమంలో మనస్తాపానికి గురై ఇంట్లో ఉరి వేసుకున్నాడు. మృతుడి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.



పగడ్బందీ ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

కంటి వెలుగు శిబిరాల వద్ద పగడ్బందీ ఏర్పాట్లు చేయాలని,జిల్లాలో ప్రతి ఇంటికి కంటి వెలుగు ఆహ్వాన పత్రిక అందేలా కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధించిన అధికారులను ఆదేశించారు. కంటి వెలుగు నిర్వహణ పై శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఇల్లెందు క్లబ్ హౌస్‌లో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో పట్టణ ప్రాంతంలో 3 బృందాలు గ్రామీణ ప్రాంతాల్లో 22 మొత్తం 25 వైద్య బృందాలతో 100 పని దినాల్లో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లాలో కంటి వెలుగు నిర్వహణకు అవసరమైన అన్ని పరికరాలతోపాటు వైద్య బృందాలు, సిబ్బంది అందుబాటులో ఉన్నారని అన్నారు. జనవరి 18న కంటి వెలుగు శిబిరాలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కంటి వెలుగు శిబిరాలకు వచ్చే ప్రజలు ఆధార్ కార్డులు తెచ్చుకునేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో జనవరి 16న కంటి వెలుగుపై అవగాహన సమావేశాలు నిర్వహిం చాలని, ప్రచారం చేయాలని సూచించారు. అంధత్వ రహిత జిల్లాగా తయారు చేసే దిశగా చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ టీఎస్ దివాకర, డీఎంహెచ్ఓ శ్రీరామ్, డీఆర్‌డీఓ, పురుషోత్తం, జెడ్పీసీఈఓ రఘువరన్, సీపీఓ శామ్యూల్, తదితర అధికారులు పాల్గొన్నారు.



దుండగులను శిక్షించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-కన్నాయిగూడెం

కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన ఆసరెల్లి పురుషోత్తం అనే రైతుకు చెందిన ఎకరన్నర మిర్చి పంటపై గుర్తుతెలియని వ్యక్తులు నిషేధిత గడ్డి మందు చల్లి మిర్చి పంటను నష్టపరిచారని, సదరు దుండగులపై చర్యలు తీసుకుని శిక్షించాలని సీపీఐ(ఎం) మండల కన్వీనర్ కావిరి సుధాకర్ అన్నారు. శుక్రవారం పార్టీ ఆధ్వర్యంలో ఆసరెల్లి పురుషోత్తం పురుషోత్తం మిరప పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా గడ్డి మందు ప్రభుత్వం నిషేధిత జాబితాలో ఉన్నదని, ఫర్టిలైజర్స్ యజమానులు ఈ గడ్డి మందులు అమ్ముతున్నారని అన్నారు. మండలంలో అగ్రికల్చర్ ఆఫీసర్ లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. వెంటనే కన్నాయిగూడెం మండలంలో అగ్రికల్చర్ అధికారిని నియమించాలని అన్నారు. బాధిత రైతు పురుషోత్తంను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సడవలి, బౌతు రంజిత్, కావిరి రవీందర్, జనగాం సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



పేద పిల్లలను పనులకు పంపించొద్దు

- బాలరక్షక జిల్లా కోఆర్డినేటర్ సునీల్

నవతెలంగాణ-మల్హర్‌రావు

పేద, నిరుపేద పిల్లలను పనులకు పంపించొద్దని బాల రక్షక భూపాలపల్లి జిల్లా కోఆర్డినేటర్ సునిల్ కోరారు. శుక్రవారం మండలంలోని వల్లేంకుంట గ్రామంలో పంచాయతీ కార్యదర్శి నరేశ్, మండల కోఆర్డినేటర్ సుప్రియ తో కలిసి గ్రామంలో సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బాలలతో పనికి పంపినవారిని, పని చేయించిన వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల కార్మిక చట్టాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో దుగ్యాల స్వప్న, దుగ్యాల సాయి, జనగామ అర్జయ్య కుటుంబాల్లోని పిల్లలకు కొంత న్యూట్రిషియాన్ ఆహారానికి సంబంధించిన సరుకులు అందజేశారు. పల్లెల్లో ఎవరైనా పిల్లలను ఇబ్బంది పెడితే, కూలి పనులకు పంపిస్తే పిల్లలతో కూలి పనులు చేయించినా 1098 టోల్ ఫ్రీనెంబర్ కు ఫోన్ చేయాలని చెప్పారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో గోవిందరావుపేట గ్రామానికి చెందిన అజ్మీర శారద, నేరేళ్ళ రూప, పాలడుగు సామ్రాజ్యం, బశిరెడ్డి సంపత్ రెడ్డి, కె.సాంబయ్యకు మంజూరైన రూ.19,500, రూ.18000, రూ.33500, రూ.60,000, రూ.26,000 విలువైన ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను సర్పంచ్ లావుడి యాలక్ష్మి జోగనాయక్ ఆధ్వర్యంలో ములుగు ఎమ్మెల్యే డాక్టర్ దనసరి సీతక్క శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు



పెండెం శ్రీకాంత్, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య సారయ్య, జిల్లా నాయకులు కణతల నాగేందర్ రావు, ఎంపీటీసీ గోపిదాసు ఏడుకొండలు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్య రాజు, పాలడుగు వెంకటకష్ణ, నాయకులు పాల్గొన్నారు.

రైతు ట్రాక్టర్‌కు నిప్పంటించిన దుండగులు

నవతెలంగాణ-కన్నాయిగూడెం

మండలంలో రోజు రోజుకు దుండగులు రెచ్చిపోతున్నారు. మండలంలోని బుట్టాయిగూడెం గ్రామంలో ట్రాక్టర్‌కు నిప్పంటించిన సంఘటన వెలుగుచూచింది. భాదితుడు సునార్కని చలపతిరావు వివరాల ప్రకారం.. తను ప్రతి రోజులాగే చేను పనులకు వెళ్లి వచ్చి సాయంత్రం సమయంలో తన ఇంటి ఆవరణలో ట్రాక్టర్‌ను పెట్టాడు. అదే అర్ధ రాత్రి గుర్తుతెలియని దుండగులు ట్రాక్టర్ చుట్టూ ఉన్న కట్టెల వాముకు పెట్రోల్ పోసి నిప్పంచించారు. దీంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగి ట్రాక్టర్ కు నిప్పంటుకుని కాలిపోయింది. గమనించిన బాధిత కుటుంబ సభ్యులు లేచి మంటలు ఆర్పారు. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. కాగా తాము



జాగ్రత్త పడకుంటే తమ ఇల్లు కూడా కాలిపోయి కుటుంబ సభ్యులం సజీవదాహనం అయ్యేవారమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కుట్రపూరితంగా చేసిన సంఘటన అని బాధితులు ఆరోపించారు. ఘటనపై స్థానిక పోలిస్టేషన్‌లో ఫిర్యాదు చేసానని, తమకు చట్ట ప్రకారం న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

సంక్రాంతి నాడు నర్సన్న వరపూజ

- మల్లూరులో మినీ జాతరకు తరలిరానున్న భక్తులు

నవతెలంగాణ-మంగపేట

శ్రీహేమాచల లక్ష్మీనసింహస్వామి చెంచులక్ష్మీ ఆదిలక్ష్మీల వరపూజా కార్యక్రమం మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకోని ఆదివారం రాత్రి 8 గంటలకు నయనానందకరంగా నిర్వహించనున్నట్లు ఈఓ శ్రవణం సత్యనారాయణ ప్రకటనలో తెలిపారు. హేమాచల క్షేత్రం పురాణం మేరకు మల్లూరు గ్రామంలో శ్రీహేమాచల లక్ష్మీనసింహస్వామికి ప్రవరా వరపూజ కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా ఉంద న్నారు. కోవిడ్19 వల్ల 2021-22 సంవత్సరాలలో కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు రెండు సంవత్సరాలు అంతర్గతంగా నిర్వహించినట్లు ఈఓ సత్యనారాయణ తెలిపారు. ఈ సంవత్సరం గ్రామస్తుల కోరిక మేరకు దేవాదాయ ధర్మదాయశాఖ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా స్వామి అమ్మవార్ల ప్రవరా వరపూజ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

వరపూజ సందర్భంగా మల్లూరు గ్రామంలో మినీ జాతర నిర్వహించనునట్లు తెలిపారు. మండలంలోని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు కైంకర్యం రాఘవాచార్యులు, ముక్కామల రాజశేఖరశర్మ అర్చకులు వెంకటనారాయణ శర్మ, ఈశ్వరచంద్, పవనకుమారాచార్యులు మురళీకష్ణ శర్మలు పాల్గొన్నారు.

సింగరేణి సంస్థ కోసం కార్మికులు నిరంతరం పనిచేయాలి

- ఓసి త్రీ మేనేజర్ రాజశేఖర్

నవతెలంగాణ-గణపురం

సింగరేణి సంస్థ కోసం ఉద్యోగులు నిరంతరం పనిచేయాలని పిఓ రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం సింగరేణి ఆఫీసులో సింగరేణి సంస్థ ప్రచురించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగులు అందరు సమిష్టిగా సంస్థ అభివద్ధికి పని చేయాలన్నారు. సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్షయాలను అధిగమించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో



సింగరేణి అధికారులు విశ్వనాథ్. భాను ప్రసాద్. సాయి కష్ణ .యూనియన్ నాయకులు రామచందర్. శంకర్. అజ్మీర తుకారం. తదితరులు పాల్గొన్నారు

రాందాస్ కుటుంబానికి అండగా ఉంటాం : బీఆర్ఎస్

నవతెలంగాణ-గోవిందరావుపేట

అనారోగ్యంతో మృతిచెందిన బీఆర్ఎస్ నాయ కుడు జన్ను రాందాస్ కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉండి ఆదుకుంటుందని మండల అధ్యక్షు లు సురపనేని సాయికుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని రాంనగర్ తండాలోని రాందాస్ కుటుంబాన్ని పరామర్శించారు. ఎంపీపీ శ్రీనివాసరెడ్డి జెడ్పిటిసి తుమ్మల హరిబాబు సహకారంతో క్వింటా బియ్యం, రూ. 8500 ఆర్థిక సహాయంగా అందిం చారు. రాందాస్ భార్య స్వరూప ఇద్దరు కుమారులైన రాకేష్, సాయికృష్ణను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పార్టీ చూసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహ నాయక్, పీఏసీఎస్



డైరెక్టర్ సూది రెడ్డి లక్ష్మ రెడ్డి, గోవిందరావుపేట సోషల్ మీడియా మండల కన్వీనర్ పథ్వీరాజ్ ఉట్ల, రాంనగర్ సర్పంచ్ గోవిందరావుపేట సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మోహన్ రాథోడ్, మండల కో ఆప్షన్ బాబర్, దుంపలగూడెం సర్పంచ్ వాణి రాజు నాయక్, గ్రామ కమిటీ అధ్యక్షులు బండి రాజశేఖర్, సీనియర్ నాయకులు తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు సురేష్, తదితరులు పాల్గొన్నారు,

ధరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-మంగపేట :

రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం మీ సేవా సెంటర్లలో 33 మాడ్యుల్లలో ధరఖాస్తులు చేసుకోవాలని తహసీల్దార్ వైశ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో 25 గ్రామ పంచాయతీల్లోని రెవిన్యూ గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేసి రైతుల భూసమస్యల దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ప్రభుత్వ నిభందనల మేరకు వాటిని పరిశీలించి పరిష్కరిస్తారని తెలిపారు. మీ సేవ సెంటర్లలో ప్రభుత్వం నిర్దేశించిన ధరలకంటే ఎక్కువ వసూల్లు చేస్తే రైతులు తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలన్నారు. సమస్యలు పరిష్కరిస్తామంటూ దళారులు ప్రలోభాలకు గురి చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



బీజేపీ జెండా ఎగరవేయాలి

నవతెలంగాణ-చిట్యాల

రానున్న ఎన్నికల్లో జయశంకర్ భూపాలపెల్లి నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేయాలని పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని నైన్ పాక గ్రామంలో బూత్ కమిటీ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు రాజేష్ ఆధ్వర్యంలో కమిటీ వేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరవేసే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు. గ్రామ గ్రామాన ఉన్న సమస్యలు పరిష్కరించడంలో ముందుండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్షులుగా జూన్యాల వివేక్ ఉపాధ్యక్షులుగా కుసుంబ లక్ష్మణ్, మెరుగు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా నల్లబెల్లి రాజు కార్యదర్శిగా బావు రాధాకృష్ణను ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధికార ప్రతినిధి రావుల రాకేష్, మండల నాయకుల బావు బుగులయ్యా, కిసాన్ మండల అధ్యక్షులు రాయిని శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు ఒజ్జే గోవర్ధన్ తోట్ల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సంక్రాంతి ముగ్గు...

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. మండల పరిధి ఎడపల్లి గ్రామానికి చెందిన చేకూర్తి రవళి పాల్గొని ప్రతిబ కనబరిచారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం నిలవాలని గ్రామస్తులు అభిమానులు ఆకాంక్షించారు.

దరఖాస్తుల స్వీకరణ

- మోడల్ పాటశాల ప్రిన్స్‌పాల్ దూడ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఎడ్లపల్లి గ్రామపంచాయతీ పరిధి జంగిడిపల్లిలో తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 6, 7, 10వ తరగతిలో మిగిలి ఉన్న సీట్లకు ప్రవేశాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని అర్హులైన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రిన్స్‌పాల్ దూడ వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఏప్రిల్ 16వ తేదీన నిర్వహించే ప్రవేశ పరీక్షకు ఫిబ్రవరి 15వ తేదీలోగా అర్హులైనవారు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ఈడబ్ల్యూఎస్, పీహెచ్‌సీ విద్యార్థులు రూ.125, ఓసి విద్యార్థులు రూ.200 రుసుం చెల్లించి ఆన్లైన్లో https: //telanganams.cgg.gov.in లింక్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు.



అందరిలో సహాయ దృక్పథం ఉండాలి : అనిల్ రెడ్డి

నవతెలంగాణ -మహాముత్తారం

సమాజంలో సాటి మనిషికి సహాయం చేయాలనే దృక్పథం ప్రతి ఒక్కరిలో కలిగి ఉండాలని పీఏసీఎస్ వైస్ చైర్మన్ వెల్మరెడ్డి అనిల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మహా ముత్తారం మండలంలోని మీనాజిపేట గ్రామానికి చెందిన వికలాంగుడు మడప నాగేష్ కు చెందిన ట్రైసైకిల్ బ్యాటరీ పనిచేయకపోవడంతో అనిల్ రెడ్డిని సంప్రదించగా స్పందించి రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముత్యాల రాజు, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ముడెత్తుల రవిందర్, మహాముత్తారం మండల యూత్ ఉపాధ్యక్షులు మోరపల్లి సతీష్‌రెడ్డి, యూత్ సెక్రటరీ లడ్డు రెడ్డి, సీనియర్ నాయకులు బండి గణేష్,మంకూర్తి సారయ్య, బొచ్చు దేవేందర్, గంగినవేని రమేష్, బండి బాపు, గంగినవేని శ్రీనివాస్, మీనాజిపేట యూత్ అధ్యక్షులు చెర్ప రమేష్, సీనియర్ నాయకులు కొండి రాజు తదితరులు పాల్గొన్నారు.

గోవులకు దాణా వితరణ

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల గోశాలలోని గోవులకు గణపురం మండలం గాంధీనగర్ గ్రామ సర్పంచ్ మాదం మమత సుధాకర్ దంపతులు రూ.5 వేల విలువైన దాన బస్తాలను శుక్రవారం అందజేశారు. సుధాకర్ జన్మదినం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులు సుధాకర్ మమత దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.



విద్యార్థులకు మంత్రి అభినందనలు

నవతెలంగాణ-మహదేవపూర్

రాష్ట్రస్థాయి సైన్స్‌ఫెయిర్‌లో ప్రతిభ కనబర్చిన మహాదేవపూర్ ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులు దేవిక, సాయి స్పందనను గైడ్, ఉపాధ్యాయులు మడక మధును మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అభినందించారు. ఉపాధ్యాయుల చేస్తున్న కృషి ఫలితంగా విద్యార్థులు చదువులో రాణిస్తున్నారని సర్పంచ్ శ్రీపతిబాపు శుక్రవారం నవతలెంగాణతో అన్నారు. ఉపాధ్యాయుల ప్రేరణ,తల్లిదండ్రుల ప్రోత్సహం మరింత ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై మరింత గౌరవం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



మంత్రిని కలిసిన మండల నాయకులు

నవతెలంగాణణ-మహాదేవపూర్

రాష్ట్ర పౌరసరఫల శాఖ మంత్రి గంగులకమలాకర్ తండ్రి ఇటీవల మృతిచెందారు. అతని ఆస్తికలు మహాదేవపూర్ కాళేశ్వరం గోదావరి నదిలో నిమజ్జనం చేయడానికి శుక్రవారం వచ్చారు. కాగా మండల నాయకులు మంత్రిని కలిసి పరామర్శించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు, సర్పంచ్ శ్రీపతి బాబు, మండల యూత్ అధ్యక్షులు అలిమ్ ఖాన్, ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్, కాళేశ్వరం మాజీ దేవస్థానం డైరెక్టర్ శ్రీహరి, మహాదేవపూర్ యూత్ అధ్యక్షులు, నాయకులు మెరుగు లక్ష్మణ్ తదితరు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక





యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలకు తరలివెళ్లిన శ్రేణులు



నవతెలంగాణ-హన్మకొండ

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఐదవ రాష్ట్ర మహాసభలు జరుగుతున్న రంగారెడ్డి జిల్లా మన్నెగూడ కు హనుమకొండ మరియు వరంగల్ జిల్లాల బాధ్యులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. అందులో ఒక బందం హనుమకొండ డీఈవో కార్యాలయం నుంచి రాష్ట్ర మహాసభలకు తరలి వెళ్లారు. మహాసభలకు వాహనాల శ్రేణిని రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్ జెండా ఊపి ప్రారంభించారు. రెండు రోజులపాటు జరిగే ఈ మహాసభల్లో విద్యారంగ ,ఉపాధ్యాయ సమస్యలపై చర్చిస్తారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా గౌరవ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కేరళ రాష్ట్ర మాజీ ఆరోగ్యశాఖ మంత్రి కేకే శైలజ మరియు ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్లు తదితరులు పాల్గొంటారని టీఎస్ యుటిఎఫ్ నాయకులు తెలిపారు. మహాసభలకు తరలి వెళ్ళిన వారిలో హనుమకొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏం సదాశివరెడ్డి, పెండెం రాజు వరంగల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాటికాయల కుమార్, బద్దం వెంకటరెడ్డి ఉపాధ్యక్షులు సిహెచ్ రవీందర్ రాజు, కోశాధికార కిరణ్ కుమార్, సి సుజన్ ప్రసాద్ రావు ఏం అన్నా దేవి కార్యదర్శులు సిఎస్ఆర్ మల్లిక్, కే.మోజేష్ జి భాస్కరరావు , పాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్టుకు పరామర్శ



నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలంలోని చింతపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు కుడితాడి బాబురావు తండ్రి రాజేశ్వరరావు గత రెండు రోజుల క్రితం మరణించగా, నేడు వారి కుటుంబాన్ని స్వగహంలో పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని రాజేశ్వరరావు చిత్రపటానికి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో బిజెపి మండల అధ్యక్షుడు కుడితాడి చిరంజీవి, కూనవేని బాలకిషన్ తదితరులు ఉన్నారు.

రంగలీల మైదానం వాకర్స్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం



నవతెలంగాణ-మట్టెవాడ

రంగలీల మైదానం వాకర్స్ అసోసియేషన్ నూతన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం శుక్రవారం వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని రంగలీల మైదానంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ విచ్చేసి ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు బొమ్మల అంబేద్కర్, కార్యదర్శి సిరంగి రాజ్ కుమార్, కోశాధికారి కే కోదాటి శ్యామ్ తో పాటు మిగతా కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయన సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ దసరా ఉత్సవాలకు పేరెన్నిక పొందిన రంగలీల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులు ఒక కమిటీగా ఏర్పడి సహెూదృయ వాతావరణంలో ఒకరికొకరు బాగోగులు చూసుకోవడం ఆనందదాయకమన్నారు. వాకర్స్ అసోసియేషన్కు కావలసిన వసతులు సమకూర్చడంతో పాటు వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, మైదానంలో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ 33 జిల్లా కమిటీ నాయకులు తడక కుమార్ స్వామి, రేజన్ కంలార్ గౌడ్, దేశి లక్ష్మీ నారాయణ రెజీన్ కోఆర్డినేటర్ 41 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి, 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మా రవి, మేడిది మధుసూదన్, నాగపురి సంజయ్ బాబు, కస్తూరి రాజు, 33 జోనల్ చైర్పర్సన్ కోనూరు వేణుగోపాల్, నూతన కార్యవర్గ సభ్యులు గుడిమెళ్ళ మోహన్, పార్వతి కష్ణంరాజు, బజ్జూరి వాసు, కదిరి కుమార్, అంకం ప్రవీణ్, బత్తుల రమేష్, శీను, కోరే పరుశరాం, గుర్రపు కిరణ్, శ్రీపతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

యూజీ ఆయుష్ కన్వీనర్ కోటా సీట్లకు కౌన్సెలింగ్

నవతెలంగాణ-మట్టెవాడ

యూజీ ఆయుష్ వైద్యవిద్య సీట్ల భర్తీకి కాను ఈ నెల 16, 17తేదీల్లో రెండవ విడత వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు యూనివర్సిటీ ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం నోటిఫికేషన్ విడుదల చేసింది. యూనివర్సిటీ పరిధిలోని ఆయుష్ కళాశాలల్లో హెూమియోపతి (బీహెచ్ఎంఎస్), ఆయుర్వేద (బీఏఎంఎస్), యునాని (బీయూఎం ఎస్), నేచురోపతి-యోగా (బీఎన్వైసీ) కోర్సుల్లో కన్వీనర్ కోటా సీట్లను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. ఈ నెల 16 వ తేదీ ఉదయం 8 గంటల నుంచి 17 వ తేదీ సాయంత్రం 6గంటల వరకు అభ్యర్థులు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలి. తుది మెరిట్ జాబితాలోని అర్హులైన అభ్యర్థులు కళాశాలల వారీగా ఆప్షన్లు నమోదు చేసుకోవాలి. అయితే ఆలిండియా కోటాలో, కాళోజీ, ఎన్టీఆర్ యూనివర్సిటీలలో ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సులలో సీటు పొందిన అభ్యర్థులు ఈ వెబ్ కౌన్సిలింగ్కు అనర్హులు. మరింత సమాచారం కోసం యూనివర్సిటీ వెబ్సైట్ www.knruhs.telangana.gov.in ను చూడవలసిందిగా యూనివర్సిటీ వర్గాలు తెలిపారు.

వసంతాపూర్లో ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని వసంతపూర్ గ్రామంలో ఎఫ్ఎంసి ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. గ్రామ మహిళలు ఉత్సాహంతో పాల్గొని రంగురంగులతో రంగవల్లులు వేశారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలకు స్థానిక సర్పంచ్ ముక్కెర అనూష ప్రేమ్ సాగర్ కంపెనీ అందించిన బహుమతులను విజేతలకు అందజేశారు. ఈ సందర్భంగా కంపెనీ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్ శ్రీకాంత్ మాట్లాడుతూ రైతులు తమ వరి పంట క్షేత్రంలో మొదటి దశలో వచ్చే మోగిపురుగు నివారణకు పెర్థర గుళికలు ఎకరానికి నాలుగు కిలోల మోతాదులో చల్లుకోవాలని, తెల్ల కంకుల నివారణకు కంపెనీ మందులు వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అనిల్, ప్రేమ్, ఉపసర్పంచ్ మోకిడే మహేందర్, మాజీ ఎంపిటిసి కోసరి గోపాల్, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

క్రీడలు యువతలో సమైక్యత భావాన్ని పెంచుతాయి



నవతెలంగాణ-చెన్నారావుపేట

గ్రామీణ క్రీడలు యువతలో సమైక్యత భావాన్ని పెంచుతాయని మాజీ ఎంపీపీ జక్కా అశోక్, బిఆర్ఎస్ మండల నాయకుడు కంది కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అమతండలో నిర్వహిస్తున్న క్రికెట్ క్రీడలను మాజీ జెడ్పిటిసి జనుతుల రాంరెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు ఎండి రఫీ, శుక్రవారం ప్రారంభించారు .అనంతరం కష్ణ చైతన్య మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసం శరీరక దారుఢ్యం పెంచడానికి దోహదపడతాయని క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా కషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ రాంబాబు, దేవ్ సింగ్, సుదర్శన్ గౌడ్, క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా

పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



నవతెలంగాణ-సంగెం / గీసుగొండ

తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు చూసి యువకులు బిఆర్ఎస్లో చేరుతున్నారని వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం గీసుగొండ మండలం కొమ్మాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు హన్మకొండలోని ఎమ్మెల్యే నివాసంలో బిఆర్ఎస్ లో చేరారు. వారికి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబం ప్రభుత్వం అందించే ప్రభుత్వ పథకాలతో లబ్దిపొందుతుందన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి పేదావాడి గుండెలో కేసీఆర్ ఉంటారన్నారు. రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమపథకాలను చూసి దేశంలోని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో గట్టు రాజు,జక్కుల రవి, సమ్మయ్య, సంపత్,కొండం అశోక్,గడ్డల రాజు,కడారి కుమారస్వామి, కంచునారాయణ, దూడ మహేందర్, గాదం లక్ష్మణ్,చిట్టే సమ్మయ్య, గాధం ప్రవీణ్, యాటరాజు, దూడే రాజు,పల్లె నరేష్, ముద్దేర బోయిన యాకయ్య,నాగనాబోయిన యాకయ్య, గట్టు జయపా ల్ రెడ్డి, దూడే చంద్రు, కడారీ కుమారస్వామి, కొండ అనిల్ లతో పలువురు చేరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పోలీసు ధర్మారావు, సర్పంచ్ వీరాటి కవిత రవీందర్ రెడ్డి, నాయకులు వీరాటి రవీందర్ రెడ్డి, నాగేశ్వరరావు, మల్లారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రారంభమైన మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు

- ఐదు లక్షలకు పైగా తరలిరానున్న భక్తులు
- భారీగా పోలీసులతో బందోబస్తు





నవతెలంగాణ-ఐనవోలు

శ్రీమల్లికార్జున స్వామి దేవస్థానం 2023 సంవత్సరం జాతర బ్రహ్మోత్సవాలకు ధ్వజారోహణ కార్యక్రమంతో అంకురార్పణ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రసిద్ధి చెందిన హన్మకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభమైనాయి. ఉత్సవాలకు రాష్ట్రంలోని నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనను న్నారు. ఈ నేపథ్యంలో అధికారులు దాదాపు 3 లక్షల నుంచి 5 లక్షల వరకు భక్తులు మల్లికార్జునస్వామి ని దర్శించుకుంటారని అంచనా వేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలుఏర్పాట్లు చేశారు. సీపి వరంగల్ కమిషనర్ ఏవి రంగనాథ్ ఆదేశాల మేరకు సీసీ కెమెరాల తో నిఘా ఏర్పాటు చేశారు. జాతర సమయంలో తప్పిపోయిన వారి ఆచూకీ తెలిపే విధంగా మైక్ సెట్లను అమర్చారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. వాహనాలను నిలపడం కోసం పార్కింగ్ స్థలాలు ఏర్పాట్లు చేశారు. దేవాలయం చుట్టు ప్రక్కల క్యూ లైన్లు ఏర్పాటు చేశారు.14న శనివారం భోగి, 15న మకర సంక్రాంతి బండ్లు తిరుగుట,16న సోమవారం కనుమ శ్రీ స్వామివారి దర్శనాలు ఉంటాయి. ఫిబ్రవరి 5వ ఆదివారం రేణుకా దేవిఎల్లమ్మ పండుగ, 18న శనివారం మహాశివరాత్రి శివ కళ్యాణం లింగోద్భవము పెద్దపట్నం, 19న ఆదివారం ఒగ్గు పూజారులుచే పెద్దపట్నం స్వామి వారి దర్శనం ఉంటుందని నిర్వహణ అధికారులు తెలిపారు.

సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందిద్దాం

రెడ్క్రాస్ చైర్మన్ డాక్టర్ విజయచందర్ రెడ్డి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

సంక్రాంతి పండుగ సందర్భంగా హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ ప్రాంగణంలో రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గ సభ్యులు తెలంగాణ సంస్కృతిని పరిరక్షించడంలో భాగంగా శుక్రవారం రోజున ముగ్గుల పోటీ ఘనంగా నిర్వహించింది. ఈ ముగ్గుల పోటీలలో రెడ్ క్రాస్సొసైటీ మహిళా సిబ్బంది పాల్గొని ముగ్గులు వేసినారు. అనంతరం పాల్గొన్న మహిళా సిబ్బంది అందరికి పాలకవర్గం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను మనం పాటిస్తూ భవిష్యత్తు తరాలకు అందించాలన్నారు. ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచే స్తూ సంక్రాంతి పండుగకు పతంగులు ఎగురవేస్తూ, ముగ్గులు వేయడం ఆనందాన్ని ఇస్తుందని చెప్పారు. ముగ్గుల పోటీల కన్వీనర్గా డాక్టర్ టి.విజయలక్ష్మి నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పాలక వర్గ సభ్యులు: డాక్టర్ టి. విజయలక్ష్మిరెడ్ క్రాస్ సిబ్బంది: కరుణ శ్రీ, సునీత, స్వప్న, కల్పన , విజయ, సమ్మక్క, లతా, శరణ్య, సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

ముందు చూపుతోనే రెండో దశ కంటి వెలుగు

పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



నవతెలంగాణ-సంగెం/గీసుగొండ

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపుతోనే కంటి వెలుగు రెండో దశ కార్యక్రమాన్ని ప్రారంభిం చారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గీసుగొండ మండలం కోనా యిమాకుల రైతువేధిక లో కంటి వెలుగు కార్యక్రమం పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జనవరి 18 నుంచి జూన్ 30 వరకు జరిగే రెండో దశ కంటి వెలుగు కార్యక్రమాన్ని లాంఛనంగా ఈ నెల18న ఖమ్మంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం 250 కోట్ల రూపాయలు ఖర్చుచేస్తుందని తెలిపారు. ప్రపంచంలోనే సామూహిక కంటి వెలుగు కార్యక్రమం దేశంలో మరెక్కడా లేదన్నారు.ఇంత మంచి కార్యక్రమాన్ని అందరం కలిసికట్టుగా పనిచేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కంటివెలుగు మొదటి విడతలో ఎదురైన సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఒక ప్రణాళికతో గ్రామాల్లో క్యాంపులు నిర్వహణ చేసేందుకు ఒక ప్రణాళికతో వెళ్లాలని అధికారులకు,ప్రజా ప్రతినిధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పోలీసు ధర్మారావు, సర్పంచ్ డోలే రాధాభాయ్ చిన్ని, యంపిడిఓ రమేష్, వైద్యాధికారి మాధవీలత, మండల గ్రామ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భోగి సంక్రాంతి సంబరాలు



నవతెలంగాణ-పరకాల

పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ముందస్తుగా విద్యార్థులచే భోగి, సంక్రాంతి, రంగవల్లికలు, పతంగి ఎగురవేయు కార్యక్రమాలను శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ సంపత్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సర్దార్ పర్యవేక్షణలో జరగగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ సంపత్ కుమార్ మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబకంగా భోగి సంక్రాంతి పండుగలు జరుగుతాయని అన్నారు. నిరంతరం చదువులో ఉన్న విద్యార్థులకు మానసిక ఉల్లాసానికి, ప్రశాంతతకు,సజనాత్మక శక్తిని వెలికితీయుటకు రంగవల్లికలు ఎంతో దోహదపడతాయని అన్నారు . ఈ కార్యక్రమంలోఅధ్యాపకులుఅరుణశ్రీ,రమాదేవి,జోష్ణదేవి, రవీందర్రెడ్డి, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఊరుగొండ కమిటీ ఎన్నిక

దామెర : పరకాల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఇనుగాల వెంకట్రాంరెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు మన్నెం ప్రకాష్రెడ్డి ఆధ్వర్యంలో ఊరుగొండ గ్రామ కమిటీని దాని అనుబంధ సంఘాలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గ్రామకమిటీ అధ్యక్షుడు పోలేపాక బిక్షపతి. ఉపాధ్యక్షుడు వేల్పుల మధుకర్. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, కార్యదర్శి పావుడాల మధుకర్, ప్రచార కార్యదర్శి శివాజీ, కోశాధికారి ముప్పు కుమారస్వామి, అనుబంధ సంఘాలు గ్రామ యువత అధ్యక్షులు జన్ను కిరణ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ యాకూబ్, ఉపాధ్యక్షులు మహమ్మద్ చోటా మియా, ప్రధాన కార్యద ర్శి మహమ్మద్ గని, ఎస్టీ సేల్ అధ్యక్షుడు మేకల రాము ఎన్నుకోవడం జరిగినది. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పోలిపాక శ్రీనివాస్. నల్ల సుధాకర్. పుచ్చకాయల లింగారెడ్డి. దామోదర్. కిరణ్ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి ఆరె సంక్షేమ సంఘ క్యాలండర్



నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఆరె కుస్తుల ఐక్యత కోసం ఆరె సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా కమిటీ రూపొందించిన 2023 క్యాలండర్ జిల్లాలో అన్ని గ్రామాలలోని ఆరె కుల బంధువులకు ఉచితంగా అందించడం జరుగు తుంది. అని హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే శివాజీ అన్నారు. అందులో భాగంగా నేడు ఎల్కతుర్తి మండలం లోని ఆరెపల్లె, చింతలపల్లి,దామెర, సూరారం, గ్రామాల్లో క్యాలండర్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరెకుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు కుడితాడిరాజు, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు బూర్గుల రామారావు, పేర్వాల లింగమూర్తి, సుకీనె సుధాకర్,లోనె దీపక్ జీ, తుమ్మనపల్లి రామేశ్వర్ రావు, హింగే భాస్కర్, సిరిసే చందర్రావు అంబీరు శ్రీనివాస్, ఎల్కతుర్తి మండల గౌరవ అధ్యక్షులు సోలంకి రాజేశ్వర్ రావు అధ్యక్షులు,చింతల పల్లి సర్పంచ్ కుడుతాడి రాజు, సూరారం అధ్యక్షులు హింగే రవి, ఆరెపల్లే గ్రామ అధ్యక్షులు పిరోజీ, చింతలపల్లే గ్రామ అధ్యక్షులు నర్సింగరావు, దామెర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నేతలు



నవతెలంగాణ-పర్వతగిరి

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని శుక్రవారం ఏఐసీసీ మెంబర్ మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, పరకాల ఇన్చార్జి ఇనగాల వెంకట్రామిరెడ్డి, వరంగల్ కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు తదితరులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే జిల్లాలో కాంగ్రెస్ పార్టీ స్థితిగతులను,పార్టీ పటిష్టత కోసం కషి చేస్తున్నట్లు ఆయనకు వివరించినట్లు తెలిపారు. కోసం ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ అశోక్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, జన్ను రవి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



నవతెలంగాణ-ఆత్మకూర్

క్రీడలతో యువతలో శారీరక మానసిక పెరుగుదలతో పాటు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని కాంగ్రెస్ పార్టీ ఆత్మకూర్ మండల ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు కమలాపురం రమేష్ అన్నారు. ఇనగాల ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహిస్తున్న మండల స్థాయి వాలీబాల్,కబడ్డీ టోర్నమెంట్ను ఆయన శుక్రవారం ప్రారంభించారు.రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పరకాల నియో జకవర్గ ఇంచార్జి ఇనగాల వెంకట్రామిరెడ్డి ఎంతొమంది యువతకు ఆసరాగా నిలవడంతోపాటు ప్రతి ఏటా డివిజన్, మండలాల స్థాయి క్రీడలను నిర్వహించి పారితోషకం అందిస్తున్నారని తెలిపారు. టోర్నమెంట్లో 40 టీమ్లు నమోదు చేసుకోగ..మొదటి రోజు ఆత్మకూరు, గుడెప్పాడ్ జట్లకు మధ్య పోటీ జరిగింది.ఈ పోటీలు ఈనెల 15వరకు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్లఫోరం జిల్లా నాయకులు పర్వతగిరి రాజు,పాక్స్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్,ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజు, పరకాల ఓబీసీ కన్వీనర్ బయ్య తిరుపతి,పాక్స్ డైరెక్టర్ రేవూరి జయపాల్ రెడ్డి,రాజేందర్, వార్డు సభ్యులు కాడబోయిన రవి, మండలనాయకులు పరికిరాల వాసు, రవి, సందీప్, అంజలి రమేష్, మణికంఠ తదితర నాయకులు పాల్గొన్నారు.

కేసీఆర్ హయాంలోనే ఆలయాల అభివృద్ధి

మాజీ మంత్రి కెప్టెన్ లక్ష్మీకాంతరావు



నవతెలంగాణ-భీమదేవరపల్లి

ముఖ్యమంత్రి కెసిఆర్ ద్వారానే తెలంగాణలోని అన్ని ఆలయాలు అభివద్ధి చెందుతున్నాయని మాజీ మంత్రి కెప్టెన్ లక్ష్మీ కాంతారావు అన్నారు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్ర స్వామిని హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ భువనేశ్వరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి లతో కలిసి శుక్రవారం దర్శించుకున్నారు తెలంగాణలోని మరిన్ని దేవాలయాల అభివద్ధి చేయడానికి ప్రభుత్వం కతనిజంతో ఉన్నదని తెలిపారు ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ ఎంపీపీ జక్కుల అనిత రమేష్ జడ్పిటిసి వంగ రవి దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి సర్పంచి దూడల ప్రమీల సంపత్, ఎంపీటీసీ యాటపోలు రాజమణి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై 'నవతెలంగాణ' నిరంతర పోరాటం



నవతెలంగాణ-చెన్నారావు పేట

ప్రజా సమస్యలు ప్రచురించడంలో పత్రికలు ముందు వరుసలో నిలవాలని బిఆర్ఎస్ మండల యువ నాయకుడు కంది కష్ణ చైతన్య రెడ్డి అన్నారు. శుక్రవారం 'నవతెలంగాణ' నూతన సంవత్సర క్యాలెండర్ ను మండల కేంద్రంలో జర్నలిస్ట్ అల్వాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు .ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ, ప్రజా సమస్యలు వెలికి తీసి ప్రజలకు న్యాయం జరిగే వరకూ 'నవ తెలంగాణ' దినపత్రిక నిరంతరం పనిచేస్తుందని అన్నారు. నిజాన్ని నిర్భయంగా రాయడంలో ఈ దినపత్రిక ముందు వరుసలో ఉంటుందని కొనియాడారు. కష్టజీవులకు బాసటగా నిలిచి కార్మిక ,కర్షక, శ్రామిక రైతులు, పేదల బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నవతెలంగాణ దినపత్రిక పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుండే మల్లయ్య, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండి.రఫీ, మాజీ జెడ్పిటిసి జున్ను తుల రామ్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కందగట్ల సాంబయ్య, వార్డు మెంబర్ ఉపేందర్, ములుక ఐలయ్య, సీనియర్ జర్నలిస్టులు పడిదం శోభన్, ఎండి వహీద్, ముత్యం రాజు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

రోడ్డు ప్రమాదంలో యువకుడు మతి చెందిన సంఘటన హుజురాబాద్ పట్టణంలోని వరంగల్ రోడ్డు ప్రధాన రహదారిపై నాగేంద్రదాబా ఎదురుగా ,ద్విచక్ర వాహనానికి వెనుక నుండి ఢీకొట్టిన లారీ ఒకరు మతి మరొకరికి తీవ్రగాయాలు 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు.వివరాల్లోకి వెళితే ఎల్కతుర్తి మండలం వీర్లనారాయణపూర్ గ్రామానికి చెందిన మండ సాయి, వయస్సు 20 సంవత్సరాలు అక్కడికక్కడే మతి చెందినాడు.చికిత్స పొందుతున్న ఆదిత్య ,కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

మత్స్యశాఖ అధికారిని కలిసిన గంగపుత్ర నాయకులు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర ఫిషరీస్ ఆఫీసర్ కు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ శాసనసభ సాక్షిగా చేపల చెరువుల్లో చేపల వేటపై మొదటి హక్కు సంప్రదాయ మత్స్యకారులు బెస్త గంగపుత్రులదేనని స్పష్టం చేశారని తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర జిల్లా అధికారులకు గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరపున మత్స్యకార సంక్షేమ పథకాల్లో భాగంగా కొ త్తగా ఏర్పాటు చేస్తున్న మత్స్య సహకార సంఘాలు మహిళా మత్స్య సంఘాలు మార్కెటింగ్ సొసైటీలు ఇతర సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో తొలుత గంగపుత్రులకే ప్రాధాన్యత కల్పించాలని హనుమకొండ జిల్లా మత్స్యశాఖ అధికారిని రాజేష్ ఖన్నా కోరారు.ఈ మేరకు హన్మకొండ జిల్లా మత్స్యశాఖ శాఖ అధికారికి ఖన్నా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రములో తెలంగాణ గంగపుత్ర సంఘం హనుమకొండ జిల్లా యువజన అధ్యక్షులు బయ్య మహేష్ గంగపుత్ర తదితరులు పాల్గొన్నారు.

సంగీత దర్శకుడు బిక్షపతికి నేషనల్ ప్రీమియర్ అవార్డు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియం బొగ్గులకుంట హైదరాబాద్ నందు నిర్వహించిన నేషనల్ ప్రీమియం అవార్డు 2023 సంగీత దర్శకుడు హనుమకొండ బిక్షపతిని వరించింది ఈ అవార్డు పాటలకు సంగీతం సమకూర్చినందుకుగాను భక్తి పాటలు జానపదాలు తమిళ్ హిందీ కన్నడ ఉర్దూ మరాఠీ,గుజరాత్, తెలుగు అనేక పాటలకు ప్రముఖ పాత్ర వహిస్తున్నట్టు గాను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. సినీ నటుడు ధనరాజ్ మరియు సీనియర్ సినీ నటుడు కోటేష్ మహాన్ చేతుల మీదుగా అవార్డు ప్రధాన ఉత్సవం చేశారు ఈ కార్యక్రమంలో రవి, యూనివర్సిటీ డైరెక్టర్ పరిపెల్లి రవి, గౌరీ, తదితరులు పాల్గొన్నారు.


మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-సంగెం

మండలంలోని వివిధ గ్రామాల పర్యటనలో భాగంగా భారతీయ జనతా పార్టీ పరకాల నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి గురువారం పరామర్శల పరంపరతో సుడిగాలి పర్యటన చేశారు. రామచంద్రపురం గ్రామంలో ఇటీవల ఎస్సీ కాలనీలో విద్యుత్ అధికారులు మీటర్లు పెట్టి అధిక బిల్లులు వేసి వారిపై కేసులు పెట్టి కోట్టించి దౌర్జన్యం చేసినందున బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు.వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ఎస్సీ ఎస్టీల విద్యుత్ వాడకం మీద ప్రత్యేక విధానాన్ని తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం వేల్పుల స్వామి కిడ్నీ సంబంధిత ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఉన్నందున కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. తీగరాజుపల్లి గ్రామ నల్లతీగల చంద్రమ్మ, భాగ్యనగర్ లో వక్కల వెంకటమ్మ, కాట్రపల్లిలో బట్ట మేకల ఎల్లమ్మ ఇటీవలే అనారోగ్యంతో చనిపోయినందున మతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుట్టి కుమార స్వామి, జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కిషోర్, సోషల్ మీడియా కన్వీనర్ రంగరాజు కృష్ణ, సీనియర్ నాయకులు నరహరి సమ్మిరెడ్డి,మండల కార్యదర్శి బుక్య వెంకన్న, విజయన్న యువసేన మండల అధ్యక్షుడు కాగితాల సాయి కుమార్, మండల కోశాధికారి కూస కరుణాకర్, అనిల్, అఖిల్, సిద్దార్థ, గుండవైన రాజు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



జనగామ, మహబూబాబాద్

4

శనివారం 14 జనవరి 2023

ఉక్కు పరిశ్రమ కోసం జిందాల్ కంపెనీతో కేటీఆర్ భేటీ

మానుకోటలో కేజీ టు పీజీ బాలికల విద్యా సంస్థ - ఇంజనీరింగ్ కళాశాలకు పది ఎకరాల భూసేకరణ

ఖమ్మం బహిరంగ సభకు లక్ష ఇరవై వేలమంది - మానుకోట సీఎం సభ సక్సెస్ కృతజ్ఞతాభివందనాలు



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లాలో పర్యటించిన ముఖ్య మంత్రి కేసీఆర్ వరాల జల్లు కురిపించి ఇంజనీరింగ్ కళాశాల మంజూరు, మున్సిపాలిటీలకు 125 కోట్లు, ఒక్కొక్క పంచాయతీకి 10 లక్షలు మంజూరు మంత్రి సత్యవతి రాథోడ్ సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. శుక్ర వారం మంత్రి క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సత్యవతి రాత్రి మాట్లాడారు. సీఎం పర్యటన విజయవంతం చేసిన అధికార యంత్రాం గానికి, ప్రజాప్రతినిధులకు, కార్యకర్తలకు, అన్నివర్గాల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. అన్నిరంగాల్లో వెను కబడిన మానుకోటకు కెసిఆర్ ఎన్ని నిధులైన ఇవ్వడా నికి సిద్ధంగా ఉన్నారని అభివృద్ధి చేయడానికి కేసీఆర్ కంకణబద్ధుడై ఉన్నాడని మంత్రి అన్నారు.

10 ఎకరాల స్థల సేకరణకు ఆదేశం

మహబూబాబాద్‌లో నూతనంగా నిర్మించబోయే గురుకుల ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు కోసం పది ఎకరాలు స్థల సేకరణ చేయాలని కెసిఆర్ జిల్లా కల క్టర్‌ను ఆదేశించారని తెలిపారు. గతంలో ఈ ప్రాం తంలో ఉన్న ఒక ఇంజనీరింగ్ కళాశాల కనీస సౌక ర్యాలులేక ఇతర ప్రాంతానికి తరలిపోయిందని అన్నా రు. ఇప్పుడు అలా కాకుండా ఇంజనీరింగ్ కళాశాలను అత్యాధునికంగా అన్ని కోర్సులతో రాష్ట్రస్థాయిలో నిర్మించనున్నట్లు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంజనీరింగ్ కళాశాలను తరగతులు ప్రారంభిస్తామని అన్నారు. అలాగే మానుకోటలో బాలి కల కోసం ప్రత్యేకంగా కేజీ నుంచి పీజీ వరకు ఒకే ప్రాంతంలో ప్రత్యేక విద్యా సంస్థ ఏర్పాటు కోసం కృషి జరుగుతుందని తెలిపారు. ఈకళాశాల వస్తే ఈ ప్రాం త గిరిజన బిడ్డలకు ఎంతో ఉపయోగకరంగా ఉం టుందని అన్నారు. మానుకోటకు ఇప్పుడే రెండు జాతీ య రహదారులు ఉన్నాయని, మరో జాతీయ రహదా రిని కలుపుతూ ఇల్లందు రోడ్ నుంచి సాలార్ తండ మీదుగా ఎస్పీ కార్యాలయం వరకు రింగురోడ్డు ఏర్పా టు చేయనున్నట్లు తెలిపారు. అలాగే త్వరలో గ్రీన్ ఫీల్డ్ హైవే రహదారి పనులు కూడా ప్రారంభం అవు తాయి అని తెలిపారు. కొరవి మండలం గుండాదిమ డుగు సమీపంలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూ మి ఉందని, అక్కడ అక్కడ స్పెషల్ ఎకనా మిక్ జోన్ ఏర్పాటు చేయడం ద్వారా వేలాది మంది నిరుద్యోగు లకు ఉపాధి కల్పించే ప్రణాళిక ఉందని తెలిపారు. అలాగే డోర్నకల్ నుంచి నల్గొండ ప్రత్యేకరైలు మార్గం కోసం కెసిఆర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని తెలిపారు.

ఉక్కు పరిశ్రమ కోసం కేటీఆర్ కృషి

మహబూబాబాద్‌లో ప్రత్యక్షంగా 10,000 మం దికి పరోక్షంగా 30000 మందికి ఉపాధి కల్పించే ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కోసం బొంబాయి నగరంలో జిందాల్ కంపెనీ ప్రతినిధులతో భేటీ అయినట్లు మంత్రి సత్యవతి రాత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు విభజన హామీలను అమలు చేయడంలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రెండు లక్షల ఎకరాల ఐర న్ భూముల నుంచి రక్షణ స్టీల్‌కు, వైజాగ్ స్టీల్‌కు మట్టిని తరలించారని, ఇప్పుడు ఆమట్టి ఎందుకు పని కి రాకుండా పోయిందని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పాటు విభజన హామీలైన ఉక్కు పరిశ్రమ ఏర్పాటు ములుగులో గిరిజన యూనివర్సిటీ,కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడంలో బిజెపి విఫలమైం దని అన్నారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయకపోతే బిజెపికి పుట్టగతులు ఉండవని, ఈ ప్రాంతంలో ఓటు అడిగే అర్హత ఉండదని తెలిపారు. బిజెపి ప్రభుత్వం ద్రోహిగా, ఆ పార్టీ నాయకులు ద్రోహులుగా మిగిలి పోతారని అన్నారు. గిరిజన రిజర్వేషన్లు ఇవ్వకుండా కేంద్రం ద్రోహం చేసిందని జీవో నెంబర్ 3ని కొట్టి వేసిందని విమర్శించారు.

ఖమ్మం సభకు లక్ష ఇరవై వేల మంది

ఖమ్మం జిల్లా కేంద్రంలో ఈ నెల 18న నిర్వ హించే భారీ బహిరంగసభకు మహబూబాబాద్ జిల్లా నుంచి లక్ష ఇరవై వేల మందిని తరలించాలని కేసీ ఆర్ ఆదేశించినట్లు సత్యవతి తెలిపారు. ఇందులో మహబూబాబాద్ నియోజకవర్గ నుంచి 40 వేల మం ది, డోర్నకల్ నియోజకవర్గం నుంచి 50 వేల మంది, ఇతర మండలాల నుంచి 30 వేల మందిని తరలిం చనున్నట్లు తెలిపారు. జనతరలింపు కోసం డోర్నకల్ నియోజకవర్గానికి మంత్రి దయాకర్, ఎంపీ మాలోత్ కవిత ఇన్చార్జిగా ఉంటారని, మానుకోట నియోజక వర్గానికి తనతో పాటు నూకల నరేష్ రెడ్డి ఇన్చార్జిగా ఉంటారని తెలిపారు. ఒక్కొక్క మండలానికి ఒక్కొక్క ఎమ్మెల్యే స్థాయి ప్రజాప్రతినిధి ఇన్చార్జిగా ఉంటారని తెలిపారు. మహబూబాబాద్ మండలానికి పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, గూడూరు మండలానికి మాజీ ఎంపీ సీతారాంనాయక్ ఇన్చార్జిగా ఉంటారని, మిగిలిన మం డలాలకు త్వరలో ప్రకటిస్తామన్నారు.

బయ్యారం ఉక్కును రక్షణ స్టీల్స్‌కు వద్దన్నది జిందాల్ కివ్వడానికా?

ఉక్కును ప్రయివేటు కంపెనీలకు కట్ట బెడితే చూస్తూ ఊరుకోం - సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య

నవతెలంగాణ-బయ్యారం

కేంద్ర ప్రభుత్వం ముందుకు రానందున బయ్యా రంలో జిందాల్ కంపెనీ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తే సంపూర్ణంగా సహకరిస్తామని, వారికి అన్ని రకా ల సహాయ సహకారాలు అందజేస్తామని, రాష్ట్ర మం త్రి కేటీఆర్ జిందాల్ సంస్థ యండీ సజ్జన్ జిందాల్‌కు హామీ ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రయి వేటు కార్పొరేట్ కంపెనీ అయిన జిందాల్ బయ్యా రంలో ఉక్కు పరిశ్రమ పెడితే ఈ ప్రాంత ఆదివాసీ లకు, స్థానికులకు కలిగే ప్రయోజనమేమిటో కేటీఆర్ చెప్పాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్య దర్శి గౌని ఐలయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని న్యూడెమోక్రసీ కార్యాలయంలో విలేఖరు లతో ఆయన మాట్లాడారు. ఆమోద, రక్షణ కంపెనీ లకు గతంలో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం బయ్యారం ఉక్కును అప్పగిస్తే తెలంగాణ ప్రజలు పోరాడి దానిని రద్దు చేయించారని, రక్షణ స్టీల్స్ ఒప్పందాన్ని రద్దు చేయించింది జిందాల్‌కు యివ్వటానికి కాదని కేటీఆర్ కు గుర్తించాలన్నారు. ప్రయివేటు కంపెనీకి ఇవ్వటం వలన ఉద్యోగాలలో రిజర్వేషన్లురావని, ప్రజలకుగాని, ప్రభుత్వాలకుగాని ఎలాంటి లాభం జరగదని ఆయన అన్నారు. విభజన చట్టంలో కేంద్ర ప్రభుత్వం బయ్యా రం ఉక్కు పరిశ్రమకు నిర్దిష్ట హామీ యిచ్చినా బీజేపీ ప్రభుత్వం దానిని అమలు చేయటానికి సిద్దంగా లేద ని,దానిని సాకుగాచూపి టిఆర్ఎస్ ప్రభుత్వం బయ్యా రం ఉక్కును ప్రయివేటు వాళ్ళకు కట్టబెట్టడానికి పూనుకొంటున్నదన్నారు. గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా సెయిల్ ముందుకు రాకపోతే జిందా ల్‌కు యిస్తామని ప్రకటించారు. ఇప్పుడు కేటీఆర్ కూ డా అదే మాట్లాడుతున్నాడని, ఇలాంటి ఆలోచనలను విరమించుకోవాలని, దీనిని తెలంగాణ ప్రజలు అంగీ కరించంన్నారు. లక్షకోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు రీడ జైన్, 60వేల కోట్లతో మిషన్ భగీరథ లాంటి పథకా లు తెచ్చామని గొప్పగా చెప్పుకొంటున్న కేసీఆర్ ప్రభు త్వం 30,40 వేల కోట్లతో బయ్యారం ఉక్కు పరిశ్రమ ను ఏర్పాటు చేయలేదా? అని ఆయన ప్రశ్నించారు. ఉక్కు పరిశ్రమ కోసం అందరినీ కలుపుకొని కేంద్రం పై కేసీఆర్ ఎందుకు పోరాడటం లేదో తెలపాలని,



ప్రయివేటు వాళ్ళ కివ్వడం కోసమే కేంద్రంతో దోబూ చు లాడుతున్నాడని ఐలయ్య అన్నారు. జిందాల్‌కు గాని, మరే ప్రయివేటు సంస్థలకు గాని బయ్యారం ఉక్కును కట్టబెడితే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని, కేటీఆర్ ప్రకటనను వెంటనే ఉపసంహరించు కోవా లని ఆయన డిమాండ్ చేశారు. ఈసమావేశంలో పార్టీ జిల్లా నాయకులు మదార్, మాజీ సొసైటీ చైర్మెన్ రామగిరి బిక్షం, పీవైఎల్ రాష్ట్ర నాయకులు తుడుం వీరభద్రం, గ్రామ నాయకులు కూనూరి యుగంధర్, శేషు, కొదుమూరి వీరభద్రం, జెర్రిపోతుల బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎవరికి తలవంచేంది లేదు : ఎమ్మెల్సీ కడియం

నవతెలంగాణ-లింగాలఘనపురం

నా మూపై ఏళ్ల రాజకీయ జీవితంలో ఎవరికి తలవంచలేదు, భయపడేది లేదు, ఎవరి పాదాభివందనం చేసేంది లేదని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల కురుమ సంఘం వారి అధ్వర్యంలో నిర్వ హించిన నూతన కురుమ సంఘ కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు. తదుపరి సంఘ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. కడియం శ్రీహరి మాట్లాడుతూ కురుమలు కాలానికి అనుగుణంగా మార్పుచేందాలన్నారు. కురుమ చదువు కోవాలని అప్పుడే ఆర్థికాభివృద్ధి సాధించాలని కోరారు. నూతనంగా ఏర్పడి న మండల కురుమ సంఘానికి శుభాకాంక్షలు తెలియ చేస్తూ వారికి (కురుమ సంఘానికి) తన పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు. తాను ఈస్థాయికి ఎదిగి ఇలా ఉన్నాను అంటే తాను చదువుకోవడం వలనే అని, చదువు ప్రతి ఒక్కరికీ విలువలను నేర్పుతుందని, కురుమ సంఘ బిడ్డలందరూ కూడా చదువుకోవాలని, నీతి నిజాయితీ పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. కురుమ సంఘం వారు తమకు సంఘ భవనం కావాలని కోరగా తమ రాబోయే సి.డి.పి నిధుల నుండి మంజూరి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయమనోహర్, ఎంపిటిసి భిక్షపతి, కురుమ సంఘం మండల అధ్యక్షుడు బండ చంద్రమౌళి, నెల్లుట్ల సర్పంచ్ చిట్ల స్వరూపరాణిభూపాల్ రెడ్డి, సభ్యులు, మదార్, వీరసాయి మల్లేశం, వీరస్వామి, శేఖర్, నాయకులు భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాసానికి దోహదం : ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

నవతెలంగాణ-నర్మెట్ట

క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, యువత పెడదరిన పడ కుండా క్రీడలను అలవాటు చేసుకొని రాణించి తల్లిదండ్రులకు గొప్ప పెరు తేవా లని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. శుక్రవారం నర్మెట మండల కేంద్రంలోనర్మెట్ట గ్రామ సర్పంచ్ ఆ మెడపు కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో క్రీడోత్సవాలు, సంక్రాంతి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామస్థాయి క్రికెట్ క్రీడోత్సవాలను ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి హాజరై ప్రారంభించారు. నర్మెట్ట సర్పంచ్ కమలాకర్ రెడ్డి సహకారంతో స్థానిక యువతకు 230 టీ షర్ట్స్‌ని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ ఇప్పుడున్న టెక్నాలజీ వల్ల యువత, చిన్న పిల్లలు మొబైల్ గేమ్స్‌కు అల వాటు పడ్డారని, మొబైల్ గేమ్స్ వల్ల మేధస్సు క్షీణించి అనారోగ్య బారిన పడుతు న్నారని, యువత ఫిజికల్ ఆక్టివిటీస్‌లో ముందుడాలని యువతను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింత కింది సురేష్, గ్రామ అధ్యక్షులు నక్కల రవి, వార్డు సభ్యులు కన్నబోయిన ఆంజనే యులు, ముక్కెర మహేందర్, పొన్నం బాలకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు గడ పురం శేఖర్, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సర్పాలకు స్వేచ్ఛ కల్పించిన జంతు ప్రేమికురాలు



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రమాదం బారిన పడ్డ మూగజీవాలను రక్షిస్తూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఓ ప్రత్యేక గుర్తింపును పొందిన జంతు ప్రేమికురాలు, 'నేనుసైతం' స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యురాలు మహ్మద్ సుమ ఈసారి సర్పాలను రక్షించి వాటికి స్వేచ్ఛను కల్పించారు. పట్టణంలోని శ్రీనివాస టాకీస్ ఎదుట శుక్రవారం పాములను బంధించి గారడి పేరిట ఓ వ్యక్తి మూలికలు విక్రయిస్తుండడాన్ని గ్రహించి నిలదీశారు. మూగజీవాలను బంధించి వాటి ద్వారా వ్యాపారం చేయడం శిక్షార్హమంటూ ఆగ్రహించారు. జిల్లా అటవీశాఖ అధికారులకు ఫోన్ ద్వారా సమా చారం ఇవ్వడంతో వారు హుటాహుటిన అక్కడికి చేరుకొని పాములను స్వాధీన పరుచుకొని, సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. వారివాహనంలో జమాండ్ల పల్లిలోని దట్టమైన అటవీప్రాంతానికి తీసుకొని వెళ్ళి ఆ వ్యక్తి చేతుల మీదుగానే పాములను విడిచిపెట్టారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ ఎఫ్.ఆర్.వో. కె. జోష్నాదేవి మాట్లాడుతూ మూగజీవాలను బందించి హింసిస్తున్నట్లు తమ దృష్టికి వస్తే బాధ్యులను చట్టరిత్యా కఠినంగా శిక్షిస్తామన్నారు. మరోమారు సర్పాల ద్వారా మూలికల వ్యాపారం చేస్తే కేసునమోదు చేస్తామని గారడీ దందాదారుడిని హెచ్చ రించారు. సమాచారం ఇచ్చి తన బాధ్యతను నిర్వర్తించిన సుమను ఆమె ఈ సంద ర్భంగా అభినందించారు. ప్రతి ఒక్కరూ సుమను స్ఫూర్తిగా తీసుకొని హింసకు గురవుతున్న మూగజీవాలను కాపాడేందుకు కట్టుబడి ఉండాలని పిలుపు నిచ్చా రు. అనంతరం సుమ మాట్లాడుతూ ఎవరు,ఎక్కడ, ఏజంతువును బంధించి హిం సిస్తున్నట్లు దృష్టికి వచ్చినా అటవీశాఖ అధికారులకు సమాచారాన్ని అందిం చాలని కోరారు. స్పందించిన జిల్లా అటవీశాఖ అధికారులకు సుమ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమాండ్లపల్లి డీఆర్వో. కె.రీనా, ఎఫ్‌బీవో బి. ల , ఎస్.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాజయ్యను కలిసిన యాదవ కులస్తులు



నవతెలంగాణ-లింగాలఘనపురం

హన్మకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర తొలిమాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యను శుక్రవారం లింగాల ఘణ పురం మండలం గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు, యాదవ కులస్తు లు మర్యాద పూర్వకంగా కలిసి, యాదవ కమ్యూనిటీ భవన నిర్మాణా మంజూరు కోసం వినతి పత్రాన్ని సమర్పించారు. దానికి ఎమ్మెల్యే రాజయ్య సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బస్వగాని శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ కత్తుల శ్రీపాల్ రెడ్డి, పెద్దగొల్ల సంఘీ యాదయ్య, గొల్లదండిగ పర్వతాలు, మాజీ సర్పంచ్ సంగీ రాజు రజిత, ఉపసర్పంచ్ గువ్వల రవి, జనగా మ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దండిగా మహేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు దండిగ సత్యనారాయణ, సంగీ పాపయ్య,జీడికల్ దేవస్థానం డైరెక్టర్ దండిగ ఐలయ్య, గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ దండిగ నరసింహులు, గ్రామ సీని యర్ నాయకులు దడిగే రాములు, దండిగా నరసింహులు, దండిగా మల్లయ్య, దండ్రాకుల లింగయ్య, దుప్పటి రాములు పాల్గొన్నారు.



కుటుంబాలకు అండగా ప్రభుత్వం

నవతెలంగాణ-మహబూబాబాద్

కొరివి మండలంలో గ్రానైట్ లారీ ప్రమాదఘటనలో మృతి చెందిన ముగ్గురి కుటుంబాలకు మంత్రి సత్యవతి రాథోడ్ ఆర్థిక సహాయం చెక్కులు శుక్రవారం మానుకోటలో మంత్రి నివాసంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పీఓ అంకిత్, డీడీ ఎర్రయ్య, ఏటీడబ్లూవో సత్యవతి,కురవి జెడ్పిటిసి బండి వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుగులోత్ శ్రీరాం నాయక్ పాల్గొన్నారు.


కురుమ కులస్తులు రాజకీయంగా ఎదగాలి : గుప్తా



నవతెలంగాణ-రఘునాథపల్లి

గొర్రెల మేకల దారుల సంఘం మండల అధ్యక్షులు గుండా వెంకయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన2023 నూతన క్యాలెండర్‌ను జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు పోకల శివకుమార్ గుప్తా, ఎంపీటీసీ పేర్ని ఉషా రవి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయంగా, ఆర్థికంగా కురు మ కులస్తులు మరింత ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యా ధికారి డాక్టర్ అశోక్ రెడ్డి, జీఎంపిఎస్ జిల్లా డైరెక్టర్ కవాటి యాదగిరి, మరాటి జంపయ్య, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

కస్తూరీభా గాంధీ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-మహబూబాబాద్

రాష్ట్రవ్యాప్తంగా కస్తూరిబా గాంధీ స్కూల్ అండ్ కాలేజీలలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ ఉద్యో గులు, సిబ్బందికి వేతనాలు పెం చాలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్టియు) మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లా కంటి సూర్యం అన్నారు. యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఏవోకు ఒక వినతి పత్రం ఇచ్చారు. సూర్యం మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, కేజీబీవీలో విద్యార్థుల సంఖ్య కనుగు ణంగా హాస్టల్ సిబ్బంది పెంచాలని, జిల్లాలో ఉన్న ఖాళీ పోస్టులు భర్తీ చేస్తూ వాళ్ల కు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, వీక్లీ ఆఫ్ ఖచ్చితంగా అమలు చేస్తూ పని భారం తగ్గించాలని అన్నారు. ఏదైనా కారణంతో సిబ్బంది మృతి చెందితే 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, నైట్ డ్యూటీలకు అదనపు వాచ్ ఉమెన్‌లు కేటాయించా లని, కేజీబీల పని చేస్తున్న సిబ్బందికి ట్రాన్సర్ ప్రమోషన్ ఫెసిలిటీ కల్పించాలని తదితర సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి మాట్లాడుతూ జనవరి30న కేజీబీవీ నాన్‌టీచింగ్ ఎంప్లా యిస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహి స్తున్నామని తెలిపారు. స్పందించిన ఏవో ఉన్నతాధికారులకు తెలియజేసి సమస్య ల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లిశోహిది, సరిత, నాగమ్మ పుల్లమ్మ, లలిత, జ్యోతి, లక్ష్మీకాంతతో పాటు పివైఎల్ జిల్లా ప్రధా న కార్యదర్శి పైడ్ల యాకయ్య పాల్గొన్నారు.

సంక్రాంతి పండగకు ఊరెళ్తున్నారా?

జాగ్రత్తలు పాటించండి - ఎస్పీ శరత్ చంద్ర పవార్



నవ తెలంగాణ-మహబూబాబాద్

సంక్రాంతి పండుగకు ఇళ్లకు తాళం వేసి సొంతూళ్లకు వెళ్లే వారి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రత్యేక సూచనలు చేశారు. పండుగకు ఇంటికి తాళం వేసి వెళితే దొంగలు చోరీ చేసే ప్రమాదం ఉందని జాగ్రత్త లు తీసుకోవాలని ఎస్పీ ఒక ప్రకటనలో సూచిం చారు. ప్రజలు విలువైన వస్తువులు, ఆభరణాలు తాళం వేసిన ఇంట్లో పెట్టుకోకూడదని.. బ్యాంకు ల్లో భద్రంగా ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. సెంట్రల్ లాక్ సిస్టమ్ తాళాలు ఉపయోగించుకోవాలన్నారు. సంక్రాంతి నేపథ్యంలో దొంగతనాల నియంత్రణకు పోలీసు గస్తి నిరంతరం ఉంటుందన్నారు. ఊర్లకు వెళ్లేవారు స్థానిక పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలన్నారు.అలాగే మీ కాలనీలో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకుగానీ, డయల్ 100/112కు సమాచారం ఇవ్వాలని సూచిం చారు. ఇంట్లో అమర్చిన సీసీ కెమెరాలను మొబైల్‌లో చెక్ చేసుకుంటూ ఉండటం మంచిదని అన్నారు. ఇంటి ముందు న్యూస్‌పేపర్స్, పాలప్యాకెట్లు జమ కాకుండా చూసుకోండి. దీని ద్వారా ఇంట్లో ఎవరూ లేరని గ్రహించి దొంగలు చోరీకి పాల్పడే అవకాశం ఉందన్నారు. లైట్లువేసి ఉంచండి,మెయిన్ డోర్‌కు తాళ కనిపించకుండా కర్టెన్స్‌తో కప్పి ఉంచండి అన్నారు. బస్సుల్లో ప్రయాణించే వారు విలువైన వస్తువు లు, ఆభరణాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే, ప్రయాణాలు చేసే సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు తినడానికి ఏమైనా ఇస్తే తిరస్కరించాలని సూచించారు. పండుగ సమయంలో దొంగలు విషయంలో అత్యంత అప్రమత్తం గా లేకపోతే నష్టపోయే అవకాశం ఉందని హెచ్చరించారు.

క్రికెట్ క్రీడాకారులకు జెర్సీల పంపిణీ

క్రీడాభివృద్ధికి శోభన్ బాబు చేయూత

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం మండలం కేంద్ర లో నిర్వహిస్తున్న ప్రీమియర్ లిగ్ క్రికెట్ పోటీలకుభ మహబూబాబాద్ జిల్లా లో క్రీడాభివద్ధికి ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నేత భూక్య శోభన్ బాబు చేయూతనందిస్తున్నారు. ఇనుగుర్తి లో జరిగిన పలు క్రీడా పోటీలతో పాటు కేసముద్రం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీ లో పాల్గొంటున్న క్రీడాకారులకు భూక్య శోభన్ బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేలాది రూపాయలు ఖర్చుతో జెర్సీలను పంపిణీ చేశారు. ప్రస్తుతం కేసముద్రం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీలో పాల్గొంటున్న క్రీడాకారులందరికి 50 వేల రూపాయల విలువైన జెర్సీలను అందజేశారు. ఈ సందర్భంగా శోభన్ బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో క్రీడలకు పుట్టినిల్లుగా నిలుస్తున్న ఇనుగుర్తి తో పాటు కేసముద్రం మండలంలోని క్రీడాకారులకు ప్రోత్సాహం అందించి, జాతీయస్థాయిలో కీర్తి ప్రతిష్టలను తీసుకొచ్చేందుకు తన వంతు సహాయంగా క్రీడాకారులకు జెర్సీలు, క్రీడా సామాగ్రి అందిస్తూ ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. యువత క్రీడలతోపాటు సామాజిక బాధ్యతను పెంపొందించుకునే విధంగా భూక్యా శోభన్ బాబు ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను, ప్రోత్సాహక బహుమతులను అందజేస్తున్నట్లు శోభన్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండు జట్ల క్రీడాకారులు ప్రీమియర్ లీగ్ యాజమాన్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గిరిజన సంక్షేమ గురుకుల మహిళా కళాశాలలో ప్రవేశాలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా కళాశాలలో డిగ్రీ ప్రథమ సం వత్సరంలో అడ్మిషన్లు పొందుటకు 2023 తెలంగాణ గురుకులం అండర్ గ్రాడ్యు యేట్ కామన్ ఎంట్రెన్స్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు, అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రాంతీయ సమన్వయ అధికారి డీఎస్ వెంకన్న, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.హరిప్రియ శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ఇంటర్ చదువుతూ 2023లో పూర్తిచేసే అభ్యర్థులు అర్హులని, కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో లక్షన్నర, పట్టణ ప్రాంతాలలో రెండు లక్షలు ఉండాలని, బీకాం (సిఏ), బీకాం (జి), బిఏ (హెచ్‌ఇపి), బీఎస్సీ (ఎంపీసీ), బీఎస్సీ (ఎంపీసీఎస్), బీఎస్సీ (ఎంఎస్‌టిసిఎస్), బీఎస్సీ (ఎంజెడ్‌సి), బిఎస్‌సి (బిజెడ్‌సి), తదితర గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో ప్రవేశాలు ఉంటాయని, అర్హులైన విద్యార్థులు కళాశాలలో సంప్రదించాలని సూచించారు.



పత్రికా రంగంలో 'నవతెలంగాణ' సుదీర్ఘ ప్రస్థానం

ఎంపీపీ ఉమా మల్లారెడ్డి

నవతెలంగాణ-దంతాలపల్లి

పత్రికా రంగంలో నవతెలంగాణ సుదీర్ఘ ప్రస్థానాన్ని కొనసాగిస్తుందని ఎంపీపీ ఉమా మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం నవతెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జర్నలిస్ట్ చిల్ల నిరంజన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాసమస్యలు వెలికితీసి ప్రజలకు న్యాయం జరిగే వరకు నవ తెలంగాణ దినపత్రిక నిరంతరం పని చేస్తుందని అన్నారు. నిజాన్ని నిర్భయంగా రాయడంలో ఈ పత్రిక ముందుంటుందని కొనియాడారు. కష్టజీవులకు బాసటగా నిలిచి కార్మిక, కర్షక, శ్రామిక, రైతుల, పేదల బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నవతెలంగాణ పత్రిక నిరంతరం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోవిందరావు, మండల వైద్యాధికారి విజయ, ఎంపీఓ అప్సర్ పాషా, ఎంపీటీసీ దుబ్బాకుల వెంకన్న, పంచాయతీ కార్యదర్శులు మధు, విజయ్, సుజన, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరించిన గుడిపూడి నవీన్‌రావు



మరిపెడ : 2023 నూతన సంవత్సర నవతెలంగాణ క్యాలెండర్ ను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవ తెలంగాణ పత్రిక ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో బీచురాజ్ పల్లి సర్పంచ్ నాతి కష్ణ, మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్ కిషన్, జిల్లా రైతు సమన్వయ కమిటీ సభ్యులు పానుగోతు వెంకన్న, మైనార్టీ సెల్ మరిపెడ పట్టణ అధ్యక్షులు లతీఫ్ పాల్గొన్నారు.

క్రీడలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించిన మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామీణ క్రీడలను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తూ క్రీడాకారులకు చేయూత నిస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా మండలంలోని వావిలాలలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ క్రీడా పోటీలను ఆ గ్రామ సర్పంచ్ గంట పద్మ భాస్కర్, మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంటరవీందర్‌తో కలిసి మంత్రి ఎర్రబెల్లి ప్రారం భించారు. ఈసందర్భంగా మంత్రి కబడ్డీ కబడ్డీ అంటూ కూతబెట్టి, ఆటను ప్రారం భించారు. అనంతరం మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ కబడ్డీ ఆటలోనూ, వాలీబాల్ ఆటలోనూ, ఫుట్బాల్ ఆటలోనూ తాను కెప్టెన్‌గా ఉన్నానని, ఆటలంటే తనకు చాలా ఇష్టమని అందుకే ఆరోగ్యంగా ఉన్నానని, మీరు ఆటలను ఆడాలని, ఆరోగ్యంగా ఉండాలని, రాష్ట్రానికి పేరు తేవాలని క్రీడాకారులలో స్ఫూర్తిని రగిలిం చారు. జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనే 40 టీముల క్రీడాకారులకు అభినం దనలు తెలిపారు, ఆటలు ఆడే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. క్రీడాకారులకు చదువు ఎంత ముఖ్యమో క్రీడలు అంతే ముఖ్యం అని అన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణలో కబడ్డి క్రీడను, ఆటలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో గ్రామానికి క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసి, 1ఎకరం భూమి కేటాయించామన్నా రు. గంట అభినయ సాయిరాం జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ఆడబోతున్నా రని, ఈ సందర్భంగా అతడికి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఆటల్లో గెలుపు ఓటములు తప్పవని ఓడిపోతే బాధ పడకుండా ఛాలెంజ్‌గా తీసుకుని ఆడాలన్నారు. అంతకుముందు కబడ్డీ క్రీడాకారులను మంత్రి ఎర్రబెల్లి పరిచయం చేసుకున్నారు. అనంతరం సర్పంచ్ గంటా పద్మ భాస్కర్‌లతోపాటు మహాత్మా హె ల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట అరవింద్ మంత్రి ఎర్రబెల్లిని ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పీటీసీ శ్రీనివాసరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ వీరమనేని యాకాంతారావు, పాలకుర్తి సొసైటీ వైస్ చైర్మన్ కారుపో తుల వేణు, వావిలాల గ్రామ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ ముత్తినేని కర్నాకర్, శిలా లింగయ్య, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పోతన స్ఫూర్తితో పర్యాటక కేంద్రంగా బమ్మెర



నవతెలంగాణ-పాలకుర్తి

మహా భాగవత గ్రంథకర్త పోతన స్ఫూర్తితో బొమ్మెరను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండ లంలోని బమ్మెర గ్రామానికి చెందిన కొత్తోజు నాగాచారి దంపతులు బొమ్మెర బస్టాండు సమీపంలో ఏర్పాటు చేసిన పోతన విగ్రహాన్ని ఎమ్మెల్సీ కడియం శ్రీహ రితో కలిసి మంత్రి ఎర్రబెల్లి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ బొమ్మెర గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి మరో బాసరగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పి టిసి పుస్కురి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ జలగం నాగభూషణం, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ఉప సర్పంచ్ శివరాత్రి సుధాకర్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బత్తిని గోపాల్ గౌడ్, రైతుబంధు సమితి గ్రామ కోఆర్డినేటర్ ధార శంకరయ్య, టిఆర్ఎస్ గ్రామ ఉపాధ్యక్షుడు శివరాత్రి (కాజీపేట) సోమయ్య, గ్రామస్తులు గుడికందుల నరేష్, జోగు గోపి, జిట్టబోయిన కొమురెల్లి, బత్తిని మద న్మోహన్, వెన్నకూస యాకయ్య తదితరులు పాల్గొన్నారు,

ఖమ్మం బహిరంగ సభకు వేలాదిగా తరలాలి

నవతెలంగాణ-గార్ల

ఈ నెల 18న ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగే బిఆర్ఎస్ బహిరంగ సభకు సియం కేసీఆర్ హాజరు అవుతున్నారని, ఈ సభకు బిఆర్ఎస్ శ్రేణులు వేలాదిగా తరలి రావాలని ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా, ఎమ్మెల్సీ తాత మధు సూదనరావులు అన్నారు. స్థానిక వర్తక సంఘం భవనంలో శుక్రవారం జరిగిన బిఆర్ఎస్ పార్టీ మండల విస్తృత స్థాయి సమావేశంలో వారు మాట్లాడారు. ఆంధ్ర పాలకుల హయాంలో వెనుక బడిన తెలంగాణ రాష్ట్రాన్ని సియం కేసీఆర్ అన్ని రంగాలలో తెలంగాణ ను అభివృద్ధి చేశారని, దేశంలో ప్రజలకు మరింత సేవలు అందిస్తూ బిఆర్ఎస్ పార్టీని దేశవ్యాప్తంగా విస్తరించి దేశ రాజకీయాలలో కీలక పాత్ర పోషించనున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలలో కి తీసుక వెళ్ళి ప్రతీ గ్రామం నుండి భారీ సంఖ్యలో ప్రజలను ఖమ్మం బహిరంగ సభకు తరలించాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోల్ల శ్రీనివాస్ రావు, నాయకులు వెంకటరమణ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, జడ్పీటీసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీ, సర్పంచ్‌లు అజ్మీర బన్సీలాల్,భూక్య మోతీలాల్, రాత్నవత్ శంకర్, శ్రీను, ఎంపిటీసిలు శీలంశెట్టి రమేష్, కో-అప్షన్ సభ్యులు ఖదీర్, నాయకులు పానుగంటి రాధాకృష్ణ, మీగడ శ్రీను, బి.బాలు, ఆర్.శంకర్, బి.లక్ష్మారెడ్డి, వి.వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్ ఉన్నారు.



బహుజన రాజ్యాధికారమే లక్ష్యం

దళిత అధికారులు ఛీఫ్ సెక్రటరీ కావద్దా? కమీషన్లు ఇస్తేనే దళితబంధు

బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్





నవతెలంగాణ-వర్ధన్నపేట

దొరల గడీల పాలనను బద్దలు కొట్టి బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా బీఎస్పీ పార్టీ పక్షాన పని చేస్తామని బహుజన సమాజ్వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. రాజ్యాధికార యాత్ర రెండవ విడతలో భాగంగా శుక్రవారం 165వ రోజు వర్ధన్నపేట నియోజకవర్గంలోని వర్ధన్నపేట, ఐనవోలు మండలాలలో కొనసాగింది. మొదటగా ఐనవోలు మల్లికార్జున స్వామి దేవాలయాన్ని ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వర్ధన్నపేట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బీఎస్పీ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి ఛీఫ్ సెక్రటరీగా అన్ని రకాల అర్హతలు ఉన్నా రాణి కుముదిని ఎందుకు నియమించలేదని డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కెసిఆర్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రస్తుత సిఎస్ శాంతి కుమారి కంటే ఒక సంవత్సరం సీనియర్ అధికారి అయినా, కేవలం దళిత వర్గానికి చెందిన అధికారి కాబట్టే సిఎస్ పదవి ఇవ్వలేదని విమర్శించారు. దళిత బంధు, సచివాలయానికి అంబేద్కర్ పేరు,125 అడుగుల విగ్రహం పెడుతామని చెపుతూ, మరోపక్క దళిత అధికారులకు ఉన్నత పదవులు ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఈ అంశంపై రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎస్సీ,ఎస్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు స్పందించకపోతే చరిత్రహీనులుగా మిగిలిపోతారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో శైవ దేవాలయాలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని తెలిపారు. కాకతీయుల కాలంనాటి ఎంతో ప్రాధాన్యత కలిగిన ఐనవోలు మల్లికార్జున స్వామి దేవాలయం ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కొన్ని దేవాలయాలకు వందల కోట్లు కేటాయించి మరి కొన్నింటిని ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం గ్రామదేవతలు, శైవ దేవాలయాలపై ఉద్దేశ్యపూర్వకంగా నిర్లక్ష్యం వహిస్తుందని ఆయన పేర్కొన్నారు. బహుజన రాజ్యంలో గ్రామదేవతలకు పెద్దపీట వేస్తామన్నారు. అన్ని దేవాలయాలను సమానంగా అభివృద్ధి చేస్తామని మాటిచ్చారు. చర్చిలు,మసీదులను కూడా సమానంగా అభివృద్ధి చేసి, సమానంగా నిధులు కేటాయిస్తామన్నారు. ప్రభుత్వం బిసి వర్గాలకు తీరని అన్యాయం చేసిందన్నారు. బిసిల జనాభా 52 శాతం ఉంటే కేవలం 27శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పిస్తున్నారన్నారు. సిఎం కార్యాలయంలో ఒక్క బిసి అధికారి, ఎస్టి, మైనారిటీ అధికారి ఎందుకు లేరని మండిపడ్డారు. మరోవైపు బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో విద్వేషాలు రెచ్చగొట్టాలని చూస్తుందని ఆరోపించారు. ఉపాధ్యాయులపై బిజెపి అనుబంధ సంఘాల దాడిని ఖండించారు. బిసిల కులగణన చేయకుండా బిసిలను అవమానిస్తున్నారని పేర్కొన్నారు. బిసిలకు న్యాయం చేయకుండా మోడి తెలంగాణలో అడుగు పెట్టద్దని హెచ్చరించారు. టిఆర్ఎస్, బిఆర్ఎస్ అంటూ ఎన్ని అవతారాలెత్తినా ప్రజలు వారికి విఆర్ఎస్ ఇచ్చేందుకు సిద్ధమయ్యారని తెలిపారు. దమ్ముంటే తమిళనాడు, జార్ఖండ్, కర్ణాటక, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాల వలే బిసి,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీల రిజర్వేషన్లు పెంచి, ప్రస్తుత గ్రూప్ 1 మరియు అన్ని ఉద్యోగాలకు ఆ రిజర్వేషన్లను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా భూములను అక్రమంగా కబ్జా చేసి మాస్టర్ ప్లాన్ పేరుతో పేదలను భూ నిర్వాసితులుగా మారుస్తున్నారని గుర్తుచేశారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆగడాలను ప్రశ్నించారు. భూములు కబ్జా చేస్తూ,ప్రశ్నించిన వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ సిఎస్ సోమేష్ కుమార్, కెసిఆర్ కలిసి ధరణి పోర్టల్ తీసుకువచ్చి పేదల భూములను దోచుకున్నారని పేర్కొన్నారు. దొరల పాలన పోవాలన్నా మన బహుజన రాజ్యం రావాలని సూచించారు. అందుకోసం రాబోయే ఎన్నికల్లో బిఎస్పి పార్టీనే గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మాదారపు రవికుమార్, వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద శ్యాం,హన్మకొండ జిల్లా అధ్యక్షులు శనిగరపు రాజు, జనగామ జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి, హన్మకొండ జిల్లా ఇంచార్జి సారయ్య, వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షులు సదానందం, మహిళా నాయకురాలు పద్మ, పుష్పలత, సోమలక్ష్మి, కన్నం సునీల్, వైనాల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

రంగవల్లి భారతీయ సంస్కృతికి నిదర్శనం

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో భారతి కళాశాలలో రంగవల్లి పోటీలు

నవతెలంగాణ-వర్ధన్నపేట

భారతీయ సంస్కృతికి సంప్రదాయాలకు రంగవల్లులు నిదర్శనమని భారతి చైర్మన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జన్నపురెడ్డి అశోక్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని భారతి జూనియర్ ,డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో శుక్రవారం రంగవల్లి పోటీలలో సంస్కృతికి అద్దం పట్టేలా విద్యార్థినిలు సాంప్రదాయ దుస్తులను అలంకరించుకొని, రంగురంగుల ముగ్గులను విద్యార్థినీలు ప్రదర్శించారు. ముగ్గులలో గొబ్బెమ్మ లను పెట్టి, ఆటపాటలతో సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల చైర్మన్ జన్నపురెడ్డి అశోక్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ దేశాలన్నీ భారతీయ సంస్కృతి ఆదర్శంగా తీసుకుంటున్నారని, సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కళాశాలలో ప్రతి సంవత్సరం ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో రంగవల్లిల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు విద్యతోపాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనాలని సూచించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ కనకాచారి.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ కట్ట వెంకన్న, ఎండి గుంశావళి, అధ్యాపకులు ఎండి గౌసియా బేగం, ధనలక్ష్మి, నళిని, హారిత, అనిల్ కుమార్, మధుకర్ రెడ్డి,భాస్కర్, శ్రీనివాస్, నాగరాజు, శ్యామ్ సుందర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



పేదల సంక్షేమామే కేసీఆర్ ప్రభుత్వ లక్ష్యం

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే అరూరి రమేష్



నవతెలంగాణ-వర్ధన్నపేట

బడుగు బలహీన వర్గాల పేద ప్రజల సంక్షేమమే టిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట పట్టణానికి చెందిన 4 కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు రూ.4 లక్షల 4 వేల 464 రూపాయల విలువగల చెక్కులను, 3 ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 97000 రూపాయల చెక్కులను మొత్తం 4 లక్షల 97 వేల 464 రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే అరూరి రమేష్ వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయంతో ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లిల భారం తగ్గిందని తెలిపారు. ఆడపిల్లల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బంది పడవద్దు అనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ గారు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణ, వైస్ చైర్మన్ ఏలేందర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ రాజేష్ కన్నా, మాజీ జెడ్పీటీసీ సారంగపాణి, మండల పార్టీ అధ్యక్షుడు తుల్ల కుమార్ స్వామి, కౌన్సిలర్లు రఘు-సుజాత, తోటకూరి రాజమణి, రామక్రిష్ణ, కోఆప్షన్ సభ్యులు అజీమ్,అన్వర్ స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

భద్రతకు పట్టిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

నూతన కలెక్టర్ కార్యాలయ భద్రతకు పట్టిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టర్ కార్యాలయ భవనాన్ని కలెక్టర్ అధికారులతో సందర్శించి భద్రత దృష్ట్య సలహాలు సూచనలు ఇస్తూ తక్షణం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.కార్యాలయం చుట్టూ భద్రత కై ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని రోడ్లు భవనాల శాఖ అధికారిని ఆదేశించారు. లైటింగ్ ఏర్పాటు చేయాలని సెక్యూరిటీ 24 గంటల పాటు ఉండే విధంగా సిబ్బందికి విధులు కేటాయించాలని కలెక్టర్ కార్యాలయ ఏవో కు సూచించారు.ప్రతిరోజు పరిశుభ్రత కొరకు చర్యలు తీసుకోవాలని పారిశుద్ధ్యం మెరుగుపరుస్తూ ఎప్పటికప్పుడు కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అదేవిధంగా కార్యాలయంలోని ప్రతి గదిని కూడా పరిశుభ్రతకై చర్యలు తీసుకోవాలన్నారు.అనుమతి లేనిదే ఇతరులను కార్యాలయంలోనికి అనుమతించరాదని అధికారులకు సూచించారు. వాష్ రూమ్లను శుభ్రపరుస్తూ హాల్స్ను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఇంటర్నెట్ సదుపాయం కొరకు తక్షణం చర్యలు తీసుకోవాలని ఈ డిస్టిక్ మేనేజర్ను ఆదేశించారు. ఈనెల 17వ తారీఖున కార్యాలయాన్ని అన్ని సదుపాయాలతో కేటాయించిన విధంగా అధికారులకు అందజేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. 18వ తేదీ నుండి పాత కలెక్టర్ కార్యాలయము నుండి తరలించి తమకు కేటాయించిన నూతన కలెక్టర్ కార్యాలయం గదులలోకి సామాన్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయాల్సి ఉందని అధికారులకు తెలియజేశారు.వీడియో కాన్ఫరెన్స్ కొరకు అన్ని ఏర్పాట్లు చేయాలని టెక్నికల్ అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ డేవిడ్ రోడ్లు భవనాల శాఖ అధికారి తానేశ్వర్, సిపిఓ సుబ్బారావు, కలెక్టర్ కార్యాలయ ఏవో వెంకటరమణ, ఈడీఎం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేటి ఎల్లవ్వ జాతరకు మంత్రి ఎర్రబెల్లికి ఆహ్వానం

నవతెలంగాణ-పాలకుర్తి

ఈనెల 14 నుండి 16 వరకు జరిగే ఆలేటి ఎల్లవ్వ జాతర ఉత్సవాల్లో భాగంగా 16న జరిగే ఆలేటి ఎల్లవ్వ జాతరకు హాజరు కావాలని బమ్మెర గ్రామస్తులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దంపతులకు శుక్రవారం ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. మూడు రోజుల ఉత్సవాల్లో భాగంగా 16న అంగరంగ వైభవంగా జరిగే ఆలేటి ఎల్లవ్వ జాతరకు వేలాదిగా భక్తులు తరలి వస్తారని తెలిపారు. ఆలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్డు సౌకర్యం కల్పించారని గ్రామస్తులు తెలిపారు. జాతరకు రావాలని ఆహ్వానాన్ని అందజే సిన వారిలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బత్తిని గోపాల్ గౌడ్, ఉప సర్పంచ్ శివరాత్రి సుధాకర్, జోగు గోపన్న, కూసయాకయ్య, శివరాత్రి (కాజీపేట) సోమయ్య, జిట్టబోయిన కొమురవెల్లి, తదితరులు పాల్గొన్నారు.

ఎవరికి వారే-యమునా తీరే

జనగామ కాంగ్రెస్‌లో మూడు ముక్కలాట

సరిదిద్దని అధిష్టానం-అయోమయంలో శ్రేణులు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జాతీయ పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యం ఎక్కువని రాజకీయ విశ్లేషకులు చెబుతుంటారు. ఒక్కోసారి ఆ ప్రజాస్వామ్యం మరికాస్త ఎక్కువైనప్పుడు వ్యవహారమంతా కిష్కింధకాండను మరిపిస్తుంది. జనగామ జిల్లాలో పార్టీ నేతలు మూడు వర్గాలుగా విడిపోయి కార్యక్రమాలు నిర్వహిస్తుండడం కార్యకర్తలను ఆందోళనకు, అయోమయానికి గురిచేస్తుంది. నాయకులు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో కార్యకర్తలు ఎప్పుడు ఏ వర్గంలో ఉండాలో వారికి అంతుపట్టడం లేదు. ఇంత జరుగుతున్నా అధిష్టానం సరిదిద్ది, నేతలందరినీ ఒకే తాటిపైకి తీసుకువచ్చే ప్రయత్నం ఏమి చేస్తున్నట్లు కనిపించడం లేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు కాంగ్రెస్ పార్టీకి పెట్టని కోటగా నిలిచింది జనగామ. ఆ తర్వాత జరిగిన పరిణామాలతో పార్టీ ప్రజలకు దూరమవుతూ వస్తోంది. ఇందుకు నాయకత్వ లోపం కూడా తోడైంది. ఉన్న నాయకులేమో ఆధిపత్యం కోసం పాకులాడుతున్నారని కార్యకర్తలు వారి తీరుపై దుమ్మెత్తి పోస్తున్నారు. ఒకప్పుడు వరుస విజయాలు చవి చూసిన పార్టీ ఇప్పుడు ఉనికి కోసం వెంపర్లాడే దుస్థితికి వచ్చింది. నియోజకవర్గంతో పాటు మున్సిపాలిటీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రం ఏర్పడే వరకు కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది. అంగట్లో అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని అన్నట్లుగా కాంగ్రెస్ పార్టీలో నాయకులు ఉన్నారు. కానీ నాయకత్వం లేదు. పీసీసీ మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఒక వర్గం, ప్రస్తుత జిల్లా పార్టీ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి ఆధ్వర్యంలో మరో వర్గం, ఏఐసీసీ సభ్యులు, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంకో వర్గం, ఇలాకాంగ్రెస్ రంగస్థలం మీద ప్రస్తుతం మూడు ముక్కలాట కొనసాగుతోంది. ఒక్కో వర్గానికి ఒక్కో మండల కమిటీ, ఒక్కో పట్టణ కమిటీ పని చేస్తున్నాయి. పార్టీ అధిష్టానం పిలుపుమేరకు నిర్వహించే కార్యక్రమాలను సైతం వేరువేరుగా నిర్వహిస్తుండడం విశేషం. దీంతో కార్యకర్తలు ఏ వర్గంలో పనిచేయాలో, ఏ నాయకత్వంలో ముందుకు సాగాలో అంతుపట్టక ఆందోళనకు, అయోమయానికి గురవుతున్నారు. పార్టీ క్యాడర్‌ను కాపాడుకునేందుకైనా అధిష్టానం జోక్యం చేసుకొని వర్గ పోరును సరిదిద్దాల్సిన అవసరం ఉంది.

గతమెంతో ఘనకీర్తి...

నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి రెండు మూడు సార్లు మినహా జనగామలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే అసెంబ్లీకి ఎన్నికవుతూ వస్తున్న చరిత్ర ఉంది. గతమెంతో ఘనకీర్తి గలిగిన కాంగ్రెస్ పార్టీకి పునర్వైభవము తీసుకువచ్చే నాయకుడు ఎవరనేది ప్రశ్నార్థకంగా మిగలక ముందే అధిష్టానం జోక్యం చేసుకోవాలని కార్యకర్తలు కోరుతున్నారు. ప్రస్తుత డిసిసి అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి వరంగల్ పశ్చిమ వైపు వెళనున్నట్లు సమాచారం.



సంస్కృతి, సాంప్రదాయాల మేళవింపే సంక్రాంతి

ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి

సీపీఐ ఆధ్వర్యంలో హనుమకొండలో ముగ్గుల పోటీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సంస్కృతి, సాంప్రదాయాల మేళవింపే సంక్రాంతి పండుగ అని ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి అన్నారు. సంక్రాంతి పండుగ అతి ముఖ్యమైన పండుగలలో ఒకటని అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా సిపిఐ ఆధ్వర్యంలో హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయం ఎదుట ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన నేదునూరి జ్యోతి మాట్లాడుతూ దేశ సంస్కృతీ, సాంప్రదాయ లకు నిలయంగా ఉన్న పండగలలో సంక్రాంతి పండుగ అతి ముఖ్యమైనదని, భారతదేశంలో విభిన్న మతాలు, విభిన్న కులాలు సాంస్కృతిక రంగాలకు నిలయంగా ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మనదేశంలో ఉన్నాయన్నారు.వాటిని ఔన్నత్యాన్ని, సాంప్రదాయాలను దెబ్బతీసే విధంగా, నానాటికి దిగజార్చే విధంగా నేడు పెడదోరణులు మన ముందుకు వస్తున్నాయని, మూఢనమ్మకాలు పెంచి పోషిస్తున్నారని అన్నారు. కొత్త పంటలను, కొత్త రుచులను ఆస్వాదించుటకు క్రిమిసంహారక మందుల వాడకాన్ని తగ్గించి సాంప్రదాయ పంటలను వేసుకునేందుకు రైతులకు అనేక విధాలుగా ఈ ప్రభుత్వాలు తోడ్పడాలని జ్యోతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి,జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్,మహిళా సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మంద సదాలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమాదేవి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు కొట్టెపాక రవి, మాలోతు శంకర్, నరసయ్య,మమత, విజయలక్ష్మి, తిరుమల, మంజుల, లలిత తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం.. శారీరక దారుఢ్యం



నవతెలంగాణ-రాయపర్తి

క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం సమకూర్చుకోవచ్చని బిల్లా శివాని రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో రాయపర్తి, తొర్రూర్, వర్ధన్నపేట మండలాల కబడ్డీ పోటీలను ఏర్పాటు చేయగా. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిల్లా కబడ్డీ క్రీడను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. కబడ్డీ క్రీడ అతి పురాతనమైందని దానిని ఆదరించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.మండల స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించడం వలన క్రీడాకారుల మధ్య స్నేహభావం పెంపొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గారె నర్సయ్య, రైతుబంధు మండల కోఆర్డినేటర్ ఆకుల సురేందర్ రావు, ఎంపీటీసీ ఐత రాంచందర్, నాయకులు ఎండి నాయిమ్, ఎండీ ఉస్మాన్, డాక్టర్ కష్ణ, గారె ప్రశాంత్, లాయక్, పొగుల కొండ వేణు, సుధాకర్, చందు రాము, చందు మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణులను వేటాడితే క్రిమినల్ కేసులు

డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మైసయ్య

నవతెలంగాణ-శాయంపేట

వన్యప్రాణులను వేటాడి పట్టుకుంటే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మైసయ్య హెచ్చరించారు. శాయంపేట మండలంలో కొందరు వ్యక్తులు అటవీ పక్షులను వేటాడుతున్నారన్న పక్కా సమాచారం మేరకు శుక్రవారం డిప్యూటీ రేంజ్ అధికారి మైసయ్య సురేష్, బీట్ ఆఫీసర్ పోషాలు క్షేత్రస్థాయిలో సందర్శించి వేటగాళ్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. మండలంలో వలస కార్మికులు పక్షులను వేటాడడానికి ప్రయత్నిస్తున్నారని పక్కా సమాచారం మేరకు గుడారాలను సందర్శించి వారికి హెచ్చరికలు జారీ చేశారు. మరలా వేటాడానికి ప్రయత్నిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. వేట సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-ఆత్మకూర్

మండలంలోని పెద్దాపురం గ్రామంలో ఇటీవల మరణించిన కొంపెల్లి నరసింహ స్వామి కుటుంబాన్ని శుక్రవారం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కమల రాజేశ్వరరావు పరామర్శించి 2వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు.సర్పంచ్ మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసే కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కృష్ణం రాజు పాల్గొన్నారు.

వరంగల్ హాస్పిటల్స్ క్రికెట్ ప్రీమియర్ లీగ్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

1 జనవరి 2023 నుండి 13 జనవరి 2023 వరకు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో జరిగిన వరంగల్ హాస్పిటల్స్ క్రికెట్ ప్రీమియర్ లీగ్, టోర్నమెంట్లో 16 హాస్పిటల్స్ జట్లు పాల్గొన్నాయి. ఈ రోజు 13 జనవరి 2023న అజరా హాస్పిటల్స్, శ్రీ లలిత హాస్పిటల్ మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్లో అజరా హాస్పిటల్స్ 7 వికెట్లతేడాతో విజయం సాధించింది.మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ శ్రవణ్, తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు డా. పి. విజయ్ చందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విజేత ట్రోఫీని అందజేశారు.

నిజాయితీ చాటుకున్న రిలయన్స్ సిబ్బంది



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ నగరంలోని రిలయన్స్ ఫ్రెష్ స్టోర్స్ సిబ్బంది కస్టమర్ పోగొట్టుకున్న బంగారాన్ని అందజేసి తమ నిజాయితీని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే హనుమకొండ ప్రాంతానికి చెందిన భారత వాయిసేన రిటైర్డ్ ఉద్యోగి లక్ష్మీ ప్రసాద్ రావు-అర్చన దంపతులు రెండు రోజుల క్రితం పోచమ్మ మైదాన్ సమీపంలోని రిలయన్స్ ఫ్రెష్ స్టోర్‌లో షాపింగ్ చేశారు. ఈ క్రమంలో అర్చన రూ.35వేల విలువ గల బంగారు ఉంగరాన్ని పోగొట్టుకున్నారు. ఇట్టి విషయాన్ని శుక్రవారం స్టోర్ మేనేజర్ కిరణ్ దృష్టికి తీసుకురాగా ఆయన సిబ్బందిని అప్రమత్తం చేశారు. సిబ్బంది స్టోర్‌లో వెతికి ఉంగరాన్ని కనుగొనడంతో ప్రసాద్ రావు దంపతులకు అప్పగించారు. ఈసందర్భంగా స్టోర్ మేనేజర్ తోపాటు సిబ్బందిని ప్రసాదరావు దంపతులు అభినందించి, శాలువతో సత్కరించారు. ఈకార్యక్రమంలో శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, దాసరి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

బిసి ఈ 4 సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గంగిరేని గూడెం గ్రామంలో పోక్ర బీసీ ఈ 4 సంక్షేమ సంఘం నూతన మండల కమిటీని రాష్ట్ర అధ్యక్షులు మహ్మద్ సలీం, గౌరవ అధ్యక్షులు షేక్ ఫక్రుద్దీన్, జిల్లా అధ్యక్షుడు ఎండి ఖాసిం ఆధ్వర్యంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షులుగా షేక్అరిఫ్, ఉపాధ్యక్షులుగా షేక్ జిలాని, ప్రధాన కార్యదర్శిగా షేక్ అజీత్, కోశాధికారిగా షేక్ యాకూబ్, కార్యదర్శిగా షేక్ బోలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో షేక్ గౌస్, షేక్ సలీం, షేక్ షరీఫ్, ఇమాంశా, అంకుష్ పాషా, అఫ్జల్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ టీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-చెన్నారావుపేట

ఎమ్మార్పీఎస్ టీఎస్ చెన్నారావుపేట గ్రామ అధ్యక్షులుగా పందిర్ల రాజేందర్ ను ఏకగ్రీవంగా శుక్రవారం ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపన్న, రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శీనన్న, కోర్ కమిటీ సభ్యులు కేదాసి మోహన్, రాష్ట్ర కార్యదర్శి ఆరెపల్లి బాబన్న, జిల్లా అధ్యక్షులు నమిండ్ల చిన్న స్వామి, డివిజన్ ఇంచార్జ్ వడ్డూరి కుమారస్వామిల ఆదేశాల మేరకు చెన్నారావుపేట నంబర్ వన్ కాలనిలో ఎమ్మార్పీఎస్ టీఎస్ మండల అధ్యక్షులు ఆకులపెల్లి ఉప్పలయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బర్ల స్వామి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులుగా పందిర్ల రాజేందర్, ఉపాధ్యక్షులుగా మట్టెవాడ ఇస్మాయిల్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కొంకటి రవి, ప్రధాన కార్యదర్శిగా పైస సదానందం, ప్రచార కార్యదర్శిగా టేకుల సాంబయ్య, అధికార ప్రతినిధిగా మాదాసి శంకర్, కార్యదర్శిగా పైస రాజు, ఉపాధ్యక్షులుగా సిలువేరు యాకూబ్, కుమారస్వామిలను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.



ఐనవోలు జాతరకు బల్దియా పారిశుద్ధ్య సిబ్బంది



నవతెలంగాణ-వరంగల్

ఐనవోలు జాతరలో విధుల నిర్వర్తించేందుకు వరంగల్ మహానగరపాలక సంస్థ కార్యాలయం నుండి పారిశుద్ధ్య సిబ్బందిని నియమించినట్లు కమిషనర్ ప్రావీణ్య తెలిపారు. వరంగల్ మహా నగర పాలక సంస్థ నుండి మొత్తం 126 మందికి ఐనవోలు జాతరలో పారిశుద్ధ నిర్వహణకు విధులు కేటాయించినట్లు అందులో ఒక శానిటరీ సూపర్వైజర్, 6గురు సానిటరీ ఇన్స్పెక్టర్లు, 12 మంది సానిటరీ జవాన్లు, 4గురు హెల్త్ అసిస్టెంట్లు, 80మంది పారిశుద్ధ కార్మికులు, 16 మంది మలేరియా సిబ్బందితోపాటు రెండు స్వీపింగ్ మెషిన్లు, ఒక ట్రాక్టర్, నాలుగు స్వచ్ఛ ఆటోలు, ఒక డంపర్ ప్లేసర్, ఒక షీ టాయిలెట్‌లను పంపినట్లు తెలిపారు. చీఫ్‌మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ జ్ఞానేశ్వర్ పర్యవేక్షణలో సిబ్బంది షిఫ్టుల వారుగా నాలుగు రోజులపాటు జాతరలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తారన్నారు.

ముగిసిన త్యాగరాజ స్వామి ఆరాధన ఉత్సవాలు



నవతెలంగాణ-మట్టెవాడ

ఎన్ ఎన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హర్ష ధర్మ రక్షణ సంస్థ నిర్వహణలో వరంగల్ స్టేషన్ రోడ్డు లోని మహేశ్వరి గార్డెన్ లో గత మూడు రోజులుగా అంగరంగ వైభవంగా జరుగుతున్న త్యాగరాజ స్వామి 176వ ఆరాధనోత్సవ కార్యక్రమం చివరి రోజు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కర్ణాటక సంగీత కచేరి,నత్య ప్రదర్శనలు కవి సమ్మేళనాలు, ఆద్యాంతం అద్భుతంగా కొనసాగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నన్నపనేని నరేందర్ లోక కళ్యాణార్థం భద్రకాళి ప్రధాన పూజారి భద్రకాళి శేషు ఆధ్వర్యంలో గన్నవరం భువనేశ్వరి పీఠాధిపతులు కమలానంద భారతి స్వామి పర్యవేక్షణలో శ్రీరామ మంత్ర సర్వస్వ యజ్ఞం చేసి పూర్ణహుతి సమర్పించారు. అనంతరం సభా వేదిక పైన ప్రముఖ సంగీత విద్వంసుడు ఎందరో మంది సంగీత కళాకారులను తయారు చేసిన పివిఎస్ శేషయ్య శాస్త్రికి ఘనంగా సన్మానం చేసి "సంగీత విద్యారణ్య"బిరుదును ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులను ఒక్కొక్కరిగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలి అంటే కలలు ప్రదర్శింపబడాలని, యువత చెడు వ్యసనాల వైపు మరలకుండా ఉండడానికి ఆటలు పాటలు కలలు నత్యాలు సంగీతం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. సమాజానికి ఉపయోగపడే ప్రతి రంగాన్ని వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అభివద్ధి చేస్తానని అందులో భాగంగా కళాకారులను ప్రోత్సహిస్తూ కలలకు పూర్వవైభం తీసుకొచ్చేలా ధనవంతు కషి చేసి అందరి చూపు ఓరుగల్లు వైపు ఉండేలా చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రావీణ్య, కేయూ వాయిస్ ఛాన్సర్ తాటికొండ రామారావు, రిటైర్డ్ ప్రొఫెసర్ తిరుపతయ్య, నిర్వహణ బాధ్యులు దుబ్బ శ్రీనివాస్, దిడ్డి కుమారస్వామి, నాగపురి సంజయ్ బాబు, చింతాకుల అనిల్ కుమార్, చింతాకుల సునీల్, గుండేటి నరేందర్ తోట నవీన్ కుమార్, మనోహర్, రవి, నరసింగం, కుమారస్వామి, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింభం ముగ్గుల పోటీలు

గోకా లీలావతి ట్రస్టు ఆధ్వర్యంలో రంగవల్లి పోటీలు

నవతెలంగాణ-నర్సంపేట

సంక్రాంతి ముగ్గులు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింభిస్తాయని గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి అన్నారు. శుక్రవారం పట్టణంలోని మినీ స్టేడియంలో గోకా లీలావతి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై రంగురంగుల కళాత్మక, వినూత్నంగా ముగ్గులను వేశారు. మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్, జెడ్పీ టీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, మహిళలు అలంకరించిన ముగ్గులను తిలకించారు. టీవీ తారలు ఆరియానా, సురేష్ వాఖ్యాతగా వ్యవహరించారు.అనంతరం పోటీల్లో గెలిచిన వారికి బహుమతుల ప్రధానోత్సవంలో ముఖ్య అతిథిగా మేయర్ సుధారాణి సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ మాట్లాడారు. ముగ్గుల పోటీల్లో మహిళలు ఉత్సాహంగా రంగురంగుల ముగ్గులు వేసి పల్లెటూరు సంప్రదాయాలతో సంక్రాంతి వేడుకలను ప్రదర్శించారన్నారు. జెడ్పీ టీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ రోజున ట్రస్టు నిర్వాహకులు గోక వినోద్ తన తల్లి ప్రేమకు చిహ్నంగా ముగ్గుల పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. తల్లిదండ్రులను పట్టించుకునే వారు కొరవడుతున్న నేటి తరుణంలో వినోద్ తల్లి పట్ల ఎంతటి ప్రేమ ఉందో చూపిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలిచాడన్నారు. సంక్రాంతి ముగ్గులతో మహిళలు సంస్కృతి, సంప్రదాలను చాటిచెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుమతి గెలిచిన వల్లం పద్మకు రూ.5016, ద్వితీయ బహుమతి కింద జోగుల దివ్యజ్యోతి, బ్రహ్మకుమారికి రూ.2016 చొప్పున అందజేయగా తృతీయ బహుమతిని కింద మురహరి అపర్ణ, వడిపల్లి స్రవంతి, చంటి విజయలక్ష్మికి రూ.2016 చొప్పున అందజేశారు. మరో 10 మందికి కన్సోలేషన్ బహుమతి కింద రూ.500 నగతును అందించారు.ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ గోక రామస్వామి, గోక స్వప్న, వార్డుసభ్యులు జుర్రు రాజు,దార్ల రమాదేవి, పెండెం రాజేశ్వరి, బానాల ఇందిర, చిలువేరు రజనీభారతి, నల్లా భారతి పాల్గొన్నారు.





ఉక్కు కర్మాగారం ఏర్పాటు పై చర్చ...!

నవతెలంగాణ-బయ్యారం

జేఎస్‌డబ్ల్యూ సంస్థ ఎండీ సజ్జన్ జిందాల్‌తో ఆ సంస్థ కేంద్ర కార్యాలయంలో సమావేశమైన మంత్రి కేటీఆర్ ఉక్కు కర్మాగారం ఏర్పాటుపై భేటీ అయ్యారు. స్టీల్, సిమెంట్ వంటి రంగాల్లో ఉన్న అపార అనుభవంతో తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కోరారు. బయ్యారంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేసేందుకు మొదట కేంద్రం ముందుకొచ్చిందని, సెయిల్ కూడా సంసిద్ధత వ్యక్తం చేసిందన్న కేటీఆర్ పేర్కొనడం జరిగింది. బయ్యారంతో పాటు పక్కనున్న ఛత్తీస్‌గడ్‌లో ఉన్న ఇనుప ఖనిజం నిల్వలను దృష్టిలో ఉంచుకొని అక్కడ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉందని వివరించారు. జిందాల్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థ బయ్యారంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు ముందుకొస్తే ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందుతాయని హామీ ఇచ్చారు. విద్య, క్రీడలు, తదితర రంగాల్లోనూ పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని జిందాల్‌ను కేటీఆర్ కోరారు.తెలంగాణ ప్రభుత్వ విధానాల గురించి తమకు అవగాహన ఉందన్న సజ్జన్ జిందాల్ కొన్నేళ్లుగా తెలంగాణ ప్రభుత్వం సాధిస్తున్న ప్రగతి, పెట్టుబడుల విషయంలో సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఇదిలా ఉండగా ప్రభుత్వ రంగ పరిశ్రమ ఏర్పాటు చేయాలని, ప్రైవేట్ పరంగా ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తే పోరాటం తప్పదని మండల ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-తొర్రూరు

20 ఏండ్ల తర్వాత బాల్య మిత్రులు ఒకచోట కలుసుకోవడం చెప్పుకోలేని మధుర అనుభవం. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని స్థానిక జెడ్పీఎస్ఎస్ హైస్కూల్లో 2002-03 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. గురువులతో పాటు విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆత్మీయంగా పలుకరించుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు సంజీవ్‌కుమార్, బాలకృష్ణలు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానంలో గౌరవాన్ని పొందినప్పుడే ఉపాధ్యాయులకు పూర్తి గుర్తింపు లభిస్తుందని,విద్యార్థులఉన్నతిని తెలుపుతుంటే చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. గురువులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమిరెడ్డి, సంజీవ్‌రెడ్డి, కృష్ణమూర్తి, శ్రీనివాస్, లచ్చిరెడ్డి, వెంకన్న,సోమయ్య,భాగ్యలక్ష్మి, కరుణసాగర్, ఆలీ, యాకయ్య, సత్యరెడ్డి, లక్ష్మీనారాయణ, యాకయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బహిరంగ సభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

ఈనెల 18న ఖమ్మంలో జరిగే టిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభను జయప్రదం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు శుక్రవారం మండలంలోని శ్రీనివాస గార్డెన్‌లో జరిగిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి పాల్గొన్నారు. మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు. ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీకి మధ్య పోటీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, ఈదురు ఐలయ్య, ఎంపీపీలు తూర్పాటి చిన్న అంజయ్య జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్, పాలకుర్తి దేవస్థాన కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ, రామసాయం కిషోర్ రెడ్డి, బిందు శ్రీనివాస్, బిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి కుర్ర శ్రీనివాస్ గౌడ్, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

డీటీఎఫ్ క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-గూడూరు

డిటిఎఫ్ క్యాలెండర్, డైరీని మండల కేంద్రంలోని జడ్పిఎస్ బాలికల పాఠశాలలో డిటిఎఫ్ మండల అధ్యక్షులు బానోత్ మంగీలాల్,కార్యదర్శి గజ్జి మల్లయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే పెండింగ్‌లో ఉన్న డిఏలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వరూప, భీముడు, రూప్సింగ్, దేవేందర్ రాజు, యాకయ్య, రామ్ లాల్, శ్రీను, నిర్మలలు పాల్గొన్నారు.

రాజకీయ మార్పుకై జనసేన ముందడుగు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

నియోజకవర్గంలో రాజకీయ మార్పుకై జనసేన పార్టీని ఆదరించాలని జనసేన పార్టీ రాష్ట్రనాయకులు,పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ గాదె పృథ్వీ అన్నారు. డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌లో పార్టీ శ్రేణులతో శుక్రవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలో ఇకపై మార్పుకై జనసేన ముందడుగు గోడ పత్రిక ఆవిష్కరించారు. అనంతరం ఆయనమాట్లాడుతూ నియోజకవర్గంలో రాజకీయం కుళ్లిపోయిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు మహమ్మద్ రజాక్, రఘుపతి,ప్రశాంత్ రెడ్డి,మునిగాల పవన్, ప్రశాంత్, విజయ్, వినయ్, ప్రమోద్, బన్నీ, విశాల్, ఎండీ ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

టీషర్ట్స్ పంపిణీ చేసిన చిట్ల



నవతెలంగాణ-లింగాలఘనపురం

జనగామ జిల్లాలో జరుగుతున్న జనగామ ప్రీమియర్ లీగ్ సెషన్-2 క్రికెట్ పోటీలలో భాగంగా, నెల్లుట్ల గ్రామానికి చెందిన యాకుబ్ 11 స్టార్స్ టీంకి టీషర్ట్స్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరవ చిట్ల ఉపేందర్ రెడ్డి, ఎంపిపిల ఫోరం జిల్లా అధ్యక్షురాలు జయశ్రీ శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా టీం సభ్యులతో మాట్లాడుతూ జట్టు సభ్యులందరూ బాగా ఆడి జనగామ జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచాలని,రాబోయే రోజులలో స్టేట్ లెవెల్‌లో ఆడడానికి వీలైనంత సహాయం చేస్తానని అన్నారు.ఈకార్యక్రమంలో టీం కెప్టెన్ కొయ్యడ యాకుబ్‌తో పాటుగా టీ మెంబర్స్ కంకటి శ్రీను, గోపగోని విక్రమ్, రాపోలు రాజు, మచ కిరణ్, రాపోలు చలం, వెల్ది కిరణ్, తాళ్ల సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రాణదాతలుగా నిలుస్తున్న రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్

భగత్ సింగ్, చే గువేరా స్ఫూర్తితో సేవలు నిర్వహణ

నవతెలంగాణ-గార్ల



మారుమూల గ్రామమైన పినిరెడ్డి గూడెంలో ఏర్పడిన రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ రాష్ట్ర వ్యాప్తంగా రక్తం అందిస్తూ ప్రాణదాతలుగా నిలుస్తుండడం అభినందనీయం అని ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియా, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌లు అన్నారు. మండల కేంద్రంలోని బస్సుస్టేషన్ ప్రాంగణంలో శుక్రవారం రెడ్‌స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ 3వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా తలసీమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు నిర్వహించిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాలలో 331 మందికి పైగా రక్తదానం అందిస్తూ ఎంతో మందికి ప్రాణాలను నిలబెడుతూ యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారన్నారు. అన్ని సేవలు కన్నా రక్తదానం సేవలు అందించడం అభినందనీయం అని రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ద్వారా మరిన్ని సేవలు అందించాలని అందుకు ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. అనంతరం ఎమ్మెల్సీ తాత మధు సూదన్ మాట్లాడుతూ భగత్ సింగ్, చేగువేరా స్ఫూర్తితో యువత సేవా భావంతో ఇలాంటి రక్తదానం కార్యక్రమాలు నిర్వహించడం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన లోగోను ఆవిష్కరించి, కేక్ కేట్ చేసి క్లబ్ ద్వారా రక్తదానం చేస్తున్న దాతలకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీ, సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, ఎస్సై బానోత్ వెంకన్న, ఎంపిటీసి శీలం శెట్టి రమేష్, ఉప సర్పంచ్‌లు కె.మహేశ్వరావు, సిహెచ్.ఎల్లయ్య, ప్రయివేటు వైద్యులు బి.మహేందర్ రెడ్డి, క్లబ్ కన్వీనర్, కో కన్వీనర్‌లు సిహెచ్.కొండల్‌రావు, వి.ప్రణయ్, సభ్యులువి.కొండయ్య, యం.ఉపేందర్, వి.ఉపేందర్, వి.శ్రీను, వి.చందు, డి.శ్రీను, కె.నరేష్, రణధీర్, బి.నరేష్, సిహెచ్. వెంకటేష్, యం.సాయి, మహేష్, రాంబాబు, సిద్ధు, రాజేష్, రమేష్, రాజశేఖర్, రాజకీయ పార్టీల నాయకులు కె.ఈశ్వర్ లింగం, కె.శ్రీనివాస్, జి.లక్ష్మణ్ నాయక్, జి.మురళీ, హరి పాల్గొన్నారు.

సేవాలాల్ ఆలయ నిర్మాణం రాష్ట్రానికే ఆదర్శం కావాలి

ఎస్టీలు అని చిన్నచూపు వద్దు - సంస్కృతిని, సంప్రదాయాలను కాపాడుకోవాలి - మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-పాలకుర్తి



గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్, మేరమా యాడిల ఆలయ నిర్మాణం రాష్ట్రానికే ఆదర్శం కావాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గిరిజన ఉద్యోగులకు పిలుపు నిచ్చారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రం పాలకుర్తిలో ఏర్పాటు చేసిన గిరిజన ఉద్యోగుల రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ నియమాలు ఉన్న గిరిజనుల ఆరాధ్య దైవం సేవలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణం కోసం స్థలం కేటాయించి నిధులు మంజూరు చేశానని తెలిపారు. ఆలయ నిర్మాణంలో ప్రతి గిరిజనుడి భాగస్వామ్యం ఉండాలన్నారు. సేవాలాల్ మహారాజ్ పాలకుర్తికి నడయాడాడని చరిత్ర చెబుతుందని తెలిపారు. ఎస్టీలు అనే చిన్న చూపు ఉండకూడదని, గిరిజనులకు గొప్ప చరిత్ర ఉందన్నారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకునేందుకు సేవాలాల్ స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. గిరిజనులకు మోసం చేయడం తెలియదని, నమ్మిన వ్యక్తులకు ప్రాధాన్యత ఇస్తారని గుర్తు చేశారు. గిరిజనులకు చరిత్రలో గుర్తుండే విధంగా ఏదో చేయాలని సంకల్పంతో పాలకుర్తిలో సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టానని తెలిపారు. నియోజకవర్గ కేంద్రం పాలకుర్తిలో సుమారు 5 కోట్ల విలువ చేసే స్థలాన్ని కేటాయించామని తెలిపారు. ఆలయ నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరు చేస్తామని, మరో 10 కోట్ల వరకు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో భాగంగా పాలకుర్తిలో నిర్వహించే సేవాలాల్ జయంతి వేడుకలకు నియోజకవర్గంలోని గిరిజనులందరూ హాజరు కావాలన్నారు. బస్వపురాణ గ్రంథకర్త, తొలి తెలుగు విప్లవ కవి పాల్కురికి సోమనాథుడు, మహా భాగవతం గ్రంథకర్త బమ్మెర పోతన, వల్మీడీలో గల రామాయణ సృష్టికర్త వాల్మీకి మహర్షిలతో పాటు కవులకు, కళాకారులకు పుట్టినిల్లుగా పేరుగాంచిన పాలకుర్తి చరిత్రను ప్రపంచానికి చాటే విధంగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. పాలకుర్తి మండలానికి గొప్ప చరిత్ర ఉందన్నారు. పాలకుర్తి ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా తీర్చి దిద్దేందుకు సీఎం కేసీఆర్ సహకారంతో పర్యాటక కేంద్రంగా 50 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గొప్ప చరిత్ర కలిగి ఉన్న కవులను మేధావులను గత పాలకులు ఎన్నడూ పట్టించుకోలేదని అన్నారు. టూరిజం ప్యాకేజీలో ఆలయాల అభివృద్ధితో పాటు సేవాలాల్ ఆలయ నిర్మాణంలో పాలకుర్తి రాష్ట్రంలోనే నంబర్ వన్‌గా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు డాక్టర్ భూక్య రవి రాథోడ్, ప్రధాన కార్యదర్శి ధరావత్ రామ్ సింగ్ నాయక్, కోశాధికారి లావుడియా మల్లు నాయక్,గౌరవసలహాదారులు జరుపుల బాలు నాయక్, ధరావత్ జై సింగ్ నాయక్, తహసిల్దార్లు లావుడియా ఫుల్ సింగ్ నాయక్, భూక్య పాల్ సింగ్ నాయక్, డి.ఎస్.పి లాకావత్ దేవేందర్ నాయక్, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు లాకావత్ వెంకట్ నాయక్, లాకావత్ నాగరాజు నాయక్, గుగులోతు హుస్సేన్ నాయక్, ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-పెద్దవంగర

కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, డిప్యూటీ డీఎంహెచ్ఓ గుండాల మురళీధర్, తహశీల్దార్ రమేష్ బాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జీసస్ షైనీ చర్చిలో కంటి వెలుగు కార్యక్రమంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ18 సంవత్సరాలుపైబడిన వారందరూ తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. కంటి లోపం ఉన్నవారికి ప్రభుత్వమే కంటి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేస్తుందని తెలిపారు. పొరపాట్లకు తావివ్వకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలను భాగస్వామ్యం చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, వైద్యాధికారి నీరజ, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, ఎంపీటీసీల ఫోరం మండల కన్వీనర్ శ్రీనివాస్, ఐసీడీఎస్ సూపర్వైజర్ కవిత, ఎంపీఓ సత్యనారాయణ, సర్పంచులు, ఎంపీటీసీలు, అంగన్వాడీ టీచర్ల, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తొర్రూర్‌రూరల్ : కంటి వెలుగు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని జిల్లాను రాష్ట్రంలోనే ముందంజలో ఉంచాలని ఎంపీపీ తూర్పాటి చిన్నఅంజయ్య, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. కంటి వెలుగు కార్యక్రమంపై మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ తరగతులను మరియు స్థానిక ప్రజాప్రతినిధులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా, డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ మురళీధర్‌లతో కలిసి మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమానికై రాష్ట్ర ప్రభుత్వం రూ.200 కోట్లు కేటాయించిందని తెలిపారు. జిల్లాలోని ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు చేయాలని, అవసరమైన వారికి ఉచితంగా కండ్లద్దాలు అందించనున్నామని స్పష్టం చేశారు. జనవరి 18న సీఎం కేసీఆర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. పథకానికి తొలి విడత సత్ఫలితాలు రావటంతో రెండో విడతకు శ్రీకారం చుట్టారని వివరించారు. కంటి చూపును నిర్లక్ష్యం చేస్తూ దృష్టి లోపంతో బాధపడుతున్నవారికి వెలుగు అందించేందుకు ప్రభుత్వం చరిత్రాత్మక కార్యక్రమాన్ని నిర్వహించనున్నదని తెలిపారు. కంటి పరీక్షలు, అద్దాలు, మందులు ప్రభుత్వ ఖర్చుతో ఉచితంగా అందజేయనున్నట్టు తెలిపారు. పరీక్షలు చేసిన నెల రోజుల్లోగా అద్దాలు పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాప్ ద్వారా ఎప్పటికప్పుడు అద్దాల డిమాండ్ తీర్చేలా ఆటోమెటిక్ ఆర్డర్ ఫెసిలిటీ ఉంటుందని పేర్కొన్నారు. అద్దాల బాక్స్ మీద బార్ కోడ్ ఉంటుందని, దాన్ని స్కాన్ చేయగానే లబ్ధిదారుల వివరాలు తెలిసేలా ఏరాట్లు చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ మీరాజ్, ఎంపీడీవో కుమార్, ఆరోగ్య సిబ్బంది ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు, జెడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, ఎంపిడిఓ కేలోతు దన్సింగ్ వైద్య సిబ్బందితో కలిసి రెండవ విడత కంటి వెలుగు పథకంపై శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలకు అవగాహన కల్పించి కంటి పరీక్షలకు హాజరయ్యేలా చూడాల్సిన బాధ్యత మన అందరిదీ అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి, ఎంపిఒ పూర్ణచందర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

యువతలో క్రీడా నైపుణ్యత వెలికి తీయాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



యువతలో క్రీడా నైపుణ్యత వెలికి తీయాలనీ సీఐ ఆలే రాఘవేందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో డీవైఎఫ్ఐ, ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో లింగనబోయిన సరిత ఇర్రి కష్టారెడ్డి లింగనబోయిన ఎల్లయ్య గార్ల స్మారకార్థం సంక్రాంతి క్రీడోత్సవాలను ఏర్పాటు చేయగా సీఐతో పాటు రైతు సంఘం రాష్ట్ర నాయకులు మోకు కనకారెడ్డి ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు క్రీడల్లో రాణించాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండి, మంచిని అలవర్చుకోవాలన్నారు. డివైఎఫ్ఐ యువజన సంఘం సమస్యల పరిష్కారానికి పోరాడుతూనే, యువకుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడం కోసం ఈ గ్రామంలో గత 30 సంవత్సరాలుగా క్రీడోత్సవాలు జరపడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు, మత్స్య కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి మునిగెల రమేష్, డివైఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు కోడెపాక యాకయ్య, కేజీకేఎస్ జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య, డివైఎఫ్ఐ మండల గ్రామ కార్యదర్శులు శాతపురం రవి, నీరటి సంపత్, పిఎస్ఎం గ్రామ కార్యదర్శి లింగనబోయిన శ్రీకాంత్, నాయకులు పోలాస్ పరమేష్, పిట్టల శ్రీను, పోలాసు కిష్టయ్య, అన్నెపు అనిల్, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమంపై చిత్తశుద్ధిలేని అధికారులు

నవతెలంగాణ-జనగామ

బీఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు నిర్వహణ అవగాహన కార్యక్రమం పట్ల జనగాం మున్సిపల్ అధికారులకు చిత్తశుద్ధి కనబడుటలేదని అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్లు విమర్శిస్తున్నారు. దీనికి శుక్రవారం జనగామ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమానికి కొద్దిమంది కౌన్సిలర్లు మాత్రమే హాజరు కావడం నిదర్శనంగా చెప్పవచ్చు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాన్ని విరివిగా ప్రచారం చేయవలసిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే పూర్తి సంఖ్యలో కౌన్సిలర్లు హాజరు కాలేకపోయారని విమర్శిస్తున్నారు. అవగాహన కార్యక్రమానికి కౌన్సిలర్లు తక్కువ మంది హాజరు కావడంపై ఎమ్మెల్యే ముత్తిరెడ్డి అధికారులను మందలించినట్లు తెలుస్తుంది. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కంటి వెలుగు కార్యక్రమం ప్రాధాన్యతను వివరించారు. రాష్ట్రంలో ప్రజలు అంధత్వ నివారణ కోసం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం నిర్వహణపై మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం పట్ల పలువురు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

వృథాగా పోతున్న కుళాయి నీరు

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండల కేంద్రంలోతహసీల్దార్ కార్యాలయములో ఉన్నా కుళాయి నీరు వృథాగా పోతున్న దృశ్యం శుక్రవారం నవ తెలంగాణ కెమెరా చిక్కింది. ప్రజలు సలహాలు, సూచనలు చేసే మండల తహశీల్దార్ కార్యాలయం పరిస్థితి ట్యాంక్ నిండి బయటకు నీళ్లు చేరి మడుగు ఏర్పడుతుంది ఇది తహసీల్దార్ కార్యాలయం వాళ్ళు పట్టించుకోవడం లేదు. నిత్యం కార్యాలయం అధికారులు వస్తున్నారు పోతున్నారు. వారి పని చేసుకొని వెళ్తున్నారు. తప్ప కుళాయి పరిస్థితి పట్టించుకోవడం లేదు గ్రామ పంచాయతీ వాళ్ళు కూడా పట్టించుకోవడం లేదు. మడుగు ఏర్పడి దోమలు వస్తున్నాయి. గ్రామ పంచాయతీ, తహసీల్దార్ కార్యాలయ అధికారులు పట్టించుకోని కుళాయి మరమ్మత్తు చేసి అక్కడ ఒక ట్యాంక్ ఏర్పాటు చేయాలని,నీళ్లు వృథాగా కాకుండా చెట్లకు పోయేలా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శిగా వినోద్ కుమార్

నవతెలంగాణ-తొర్రూరు



యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శిగా పట్టణానికి చెందిన బాసనబోయిన వినోద్ కుమార్‌ను నియమిస్తూ జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ నియామక పత్రం అందజేశారు. యాదవ హక్కుల సాధన కోసం పాటుపడుతున్న వినోద్ కుమార్ సేవలను గుర్తించి నియమించినట్లు తెలిపారు.తన నియామకానికి సహకరించిన జిల్లా,రాష్ట్ర,జాతీయ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

అభివృద్ధి ప్రధాత సీఎం కేసీఆర్

మున్సిపాలిటీలకు రూ.50కోట్లు, జీపీలకు రూ.16.60కోట్లు మంజూరు
సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే రెడ్యానాయక్

నవతెలంగాణ-మరిపెడ



తెలంగాణ ప్రాంతానికి, ప్రజలకు సీఎం కెసిఆర్ ఓ వరం అని, ఎన్నో ఏళ్లుగా వెనుకబడి ఉన్న మహబూబాబాద్‌ప్రాంతాన్ని జిల్లా చేసి అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్న ఏకైక సీఎం కేసీఆర్ అని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటీలకు రూ.50కోట్లు, జీపీలకు రూ.16.60కోట్లు మంజూరు చేయటంపై హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలోని గెస్ట్ హౌస్‌లో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన జిల్లా, పట్టణాలు, జీపీల అభివృద్ధికి భారాసా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని, అందులో భాగంగా మానుకోట జిల్లాను మరింత ముందుకెళ్లేలా సభ వేదికగా జీపీలకు, మున్సిపాలిటీలకు సొంత నిధులను కేటాయించడం హర్షణీయమన్నారు. జిల్లాలోని 461 గ్రామ పంచాయతీలకు ఒక్కో గ్రామ పంచాయతీకి రూ.10లక్షలు, మరిపెడ, డోర్నకల్, తొర్రుర్ మున్సిపాలిటీలు ఒక్కో దానికి రూ.25 కోట్లు, మానుకోట మునిసిపాలిటీకి రూ.50కోట్లు మొత్తం జిల్లాకు రూ.171కోట్లు మంజూరుచేశారన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న166 గ్రామ పంచాయతీల సర్పంచులు తమ అవసరాలకు నిధులు ఉపయోగించుకోవలన్నారు. మున్సిపాలిటీలో నిధులు మంజూరైయ్యాక మీటింగ్ ఏర్పాటు చేసి వార్డుల్లో సమస్యలు గుర్తించాలని, పట్టణం అభివృద్ధికి ఈ నిధులు మరింత చేయూత నిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో లిజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు, రామడుగు అచ్యుత రావు, కుడితి మహేందర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, జడ్పి వైస్ చైర్మెన్ నూకల వెంకటేశ్వర రెడ్డి, మరిపెడ మండల ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, జడ్పీటీసీ తేజవత్ శారద రవీందర్, మున్సిపల్ చెర్ పర్సన్ గుగులోత్ సింధూర రవి నాయక్, మరిపెడ వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, వార్డు కౌన్సిలర్లు నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు పంపిణీ

నవతెలంగాణ-గార్ల



మహిళలలో దాగి ఉన్న సజనాత్మకతను వెలికి తీస్తూ సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీల సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయం అని ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియా, జడ్పీటీసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీలు అన్నారు. మండల కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఐద్వా, డివైఎఫ్ఐ అధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలకు ఎమ్మెల్యే హరిప్రియా చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని మహిళలు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. పోటీలలో ప్రథమ స్థానం అలవాల జ్యోతి, ద్వితీయ స్దానం మోడెం కళాంజలి, తృతీయ బహుమతి గన్నెబోయిన సంధ్య, నాల్గవ బహుమతి మల్లెల అఖిల, ఐదో బహుమతి మల్లెం శ్రావణిలతో పాటు ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలకు కనో లేషన్ బహుమతులు అందించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ తాత మధుసూధనరావు,సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, ఎంపిటిసి శీలంశెట్టి రమేష్,ఉప సర్పంచ్ కె.మహేశ్వరావు,ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కందునూరికవితా, మండల అధ్యక్ష,కార్యదర్శిలు అలవాల సత్యవతి, మల్లెల నాగమణి, నాయకులు సిహెచ్. మౌనిక, టి రమా,లక్ష్మీ, పద్మ,మంజుల, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి వంగూరి కొండయ్య, నాయకులు బాదం రాజేష్, పవన్, మాజీ నాయకులు కె.శ్రీనివాస్, బి.హరి, యువజన సంఘాల నాయకులు వి.రాజశేఖర్, ప్రశాంత్, షరీఫ్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపైర్‌గా రాజేందర్

నవతెలంగాణ-కేసముద్రంరూరల్



ఈనెల 17 నుండి 23 వరకు న్యూఢిల్లీ నగరంలో ఇందిరా గాంధీ స్టేడియంలో జరిగే ఈనెక్స్ సన్రైజర్స్ ఇండియా ఓపెన్ వరల్డ్ టూర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఇనుగుర్తి మండలంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఇనుగుర్తి పీఈటీ కొమ్ము రాజేందర్ టెక్నికల్ అఫీషియల్‌గా ఎన్నికైనట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు డాక్టర్ ఎస్, రమేష్ కుమార్, డాక్టర్ పి.రమేష్ రెడ్డి తెలిపారు. రాజేందర్ అనేక జాతీయ, అంతర్జాతీయ పోటీలకు అంపైర్‌గా వ్యవహరించాడని తెలిపారు. ఎంపికైన రాజేందర్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అసోసియేషన్ ట్రెజరర్ డి.నాగకిషన్, ఉపాధ్యక్షులు నిమ్మ మోహన్‌రావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జితేందర్ రెడ్డి, శ్యామ్ కుమార్, ప్రసాద్, శ్రీధర్, భాస్కర్, శ్యాం ప్రసాద్ తదితరులు అభినందించారు.



కామ్రేడ్ అచ్చయ్య ఆశయ సాధన కోసం కృషి చేయాలి

సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్

నవతెలంగాణ-కురవి

కామ్రేడ్ మల్లారపు అచ్చయ్య ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ అన్నారు. కురవి మండలం రాజోలు గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు కామ్రేడ్ మల్లారపు అచ్చయ్య గురువారం అనారోగ్యంతో హైద్రాబాద్‌లో మృతి చెందారు. వారి స్వగ్రామం రాజోలులో శుక్రవారం వారి భౌతిక కాయానికి మతుని బంధువులు అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మానుకోట జిల్లా కార్యదర్శి సాదర శ్రీనివాస్ పాల్గొని పూలమాల వేసి నివళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ అచ్చయ్య పార్టీ కోసం కడదాకా నిరంతరం శ్రమించిన నాయకునిగా వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మికసంఘం జిల్లా కార్యదర్శి గౌని వెంకన్న, యమగానీ వెంకన్నడోర్నకల్ మండల అధ్యక్ష కార్యదర్శులు మేకపోతుల అంజయ్య గాదే నాగేశ్వరరావు, లక్ష్మి నారాయణ,లక్ష్మయ్య, సిపిఎం పార్టీ నాయకులు మల్లేశం, ఎస్.కె మల్సూర్, గాదేలక్ష్మయ్య, రాజోలు సొసైటీ అధ్యక్షులు మారగాని రాజేష్, బసవ చిన్న కొమురయ్య, మారగాని వీరభద్రం, నాలం వెంకన్న, అంబటి వెంకన్న గౌడ్, పెద్ద కొమరయ్య, గుండా వెంకటేశ్వర్లు,శ్రీనివాస్ పాల్గొన్నారు.

మనగ్రోమోర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-పెద్దవంగర

సంక్రాంతి సంబరాల్లో భాగంగా కొరిపల్లి గ్రామంలో మన గ్రోమోర్ ఆధ్వర్యంలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గాజుల శోభ ప్రసాద్ రావు, ఎంపీటీసీ సభ్యులు ఎర్ర సబిత, ఏఈఓ యశస్విని పాల్గొని మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటేనే తెలుగు వారి సంస్కృతీ సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమన్నారు. పండుగ విశిష్టతను వివిధ ఆకృతులలో చూపిస్తూ వేసిన విభిన్న ముగ్గులను పలువురు ఆసక్తిగా తిలకించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉట్ల వీరారెడ్డి, మన గ్రోమోర్ మార్కెటింగ్ ఏరియా మేనేజర్ కుంచాల మహేష్, పెద్దవంగర స్టోర్ మేనేజర్ మంచినీళ్ల సురేష్, ఫీల్డ్ ఆఫీసర్ కరుణాకర్, పార్టీ అధ్యక్షుడు ఆరుట్ల వెంకట్ రెడ్డి, నాయకులు కష్టారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వార్డు సభ్యులు ప్రశాంతి, సరిత, ఊహ, ఉప్పలయ్య పాల్గొన్నారు.

గందరగోళం మధ్య లబ్దిదారుల ఎంపిక

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని తిమ్మంపేట గ్రామంలో డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారుల ఎంపిక సర్పంచ్ మంద మల్లయ్య ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామ సభలో లబ్ధిదారుల లిస్ట్ చదవడం జరిగింది. మొత్తం 25 డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు కాగా అందులో ఎనిమిది పూర్తి అయ్యాయి. పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ కోసం గ్రామసభ ద్వారా ఎంపిక చేయడం జరిగింది. నాలుగు ఎస్సీలకు, నాలుగు బీసీలకు కేటాయించడంతో, లబ్ధిదారులను గ్రామ సభ ద్వారా ఎంపిక చేశారు. గందరగోళం మధ్య లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీపీ రాడాపాక సుదర్శన్, జెడ్పిటిసి ఇల్లందుల బేబీ శ్రీనివాస్, తాసిల్దార్ స్వప్న, ఆర్ఐ అనిల్ పాల్గొన్నారు.

అంగన్వాడీలకు కూర్చీలు అందజేత

నవతెలంగాణ-సర్వెట్ల

మండలంలోని వెల్దండ గ్రామంలో నాలుగు అంగన్వాడీ కేంద్రాలకు నిమ్మ రంగమ్మ-రాజిరెడ్డిల జ్ఞాపకార్థం వారు మనుమరాలు నిమ్మ భావనారెడ్డి ప్లాస్టిక్ కూర్చీలను శుక్రవారం అందించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు హాజరవుతున్న గర్భిణీ, బాలింతలు నేలపై కూర్చోవడం ఇబ్బందులు పడుతుండటంతో భావనా రెడ్డి తమ వంతు సహకారం అందించినట్లు సర్పంచ్ నర్ర వెంకటరమణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు నిమ్మ వాసుదేవారెడ్డి, సిడీపీఓ రమాదేవి, అంగన్వాడీ సూపర్వైజర్లు సునీత, టీచర్లు బైరగోని మంజుల, శాంత, అరుణ, నాగమణి, వార్డు సభ్యులు, నాయకులు పెద్దమాతరి నర్సింహులు, కంతి చరణ్ కుమార్, గువ్వ రాములు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ ఏడిఏను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-గూడూరు



మహబూబాబాద్ జిల్లా అగ్రికల్చర్ ఏడిఏ ముప్పిడి లక్ష్మినారాయణ కూతురు డాక్టర్ ముప్పిడి యోగేశ్వరి ఇటీవల ముంబైలో మృతి చెందగా వారి కుటుంబాన్ని బిఆర్ఎస్ నాయకులు హనుమకొండలో పరామర్శించారు. ఈ పరామర్శలో గూడూరు సొసైటీ చెర్మైన్ చల్ల లింగారెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఖాసీం, గూడూరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు ముక్క లక్ష్మణ రావు, ఉట్ల సర్పంచ్ సపావట్ రాజులు పాల్గొన్నారు.

గిరిజన మోర్చా అధ్యక్షునిగా రూప్లా

నవతెలంగాణ-కొత్తగూడ



బిజెపి గిరిజన మోర్చా కొత్తగూడ మండల అధ్యక్షునిగా గాంధీ నగర్ కు చెందిన గుగులోతు రూప్లాను నియమించినట్లు బిజెపి గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసం నరేష్, బిజెపి గిరిజన మోర్చా వనబంధు రాష్ట్ర కన్వీనర్ బోడ నవీన్ నాయక్‌లు శుక్రవారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్నికైన రూప్లా మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, గిరిజన సమస్యలపై పోరాడతానన్నారు. తన ఎన్నికకు సహకరించిన గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాటోత్ హుస్సేన్ నాయక్, బిజెపి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వద్దిరాజు రామచంద్రరావు, ములుగు జిల్లా అధ్యక్షులు చింతపుడి భాస్కర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు రాంబాబు, బిజెపి జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు యాదగిరి మురళి, తోటకూరి మధు, బీజేవైఎం జిల్లా కార్యదర్శి వజ్జ రవి, బీజేవైఎం మండల అధ్యక్షులు శ్రీను,సిర బోయిన యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

గంట్లకుంట జాతరకు ఏర్పాట్లు

నవతెలంగాణ-పెద్దవంగర



సంక్రాంతి పర్వదినం నాడు గంట్లకుంటలో జరిగే ఏనే రామస్వామి జాతర ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం గ్రామ సర్పంచ్ చింతల భాస్కర్ రావు జాతర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామన్నారు. ఆలయం వద్ద విద్యుత్ ఏర్పాట్లు, మంచినీటి వసతి వంటి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో ఆలయం వద్ద 10 లక్షల ఎస్డీఎఫ్ నిధులతో ఫార్మేషన్ రోడ్డు పనులు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశోక్, కరోబార్ వెంకటస్వామి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం : మంత్రి దయాకర్ రావు

నవతెలంగాణ-దేవరుప్పుల



క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని, అదే విధంగా పరిచయాలు పెరిగి జీవితాంతం గుర్తుండి పోతుందని పంచాయతీ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని నీర్మాల గ్రామంలో ఎర్రబెల్లి దయన్న యువసైన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి వాలీబాల్ క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరుప్పుల గ్రామంలో 40 సంవత్సరాల క్రితంమే రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించే వారన్నారు. సుందర్ రాంరెడ్డి నిర్వహించిన వాలీబాల్ క్రీడల్లో యువత పెద్ద ఎత్తున తరలిరావడం అభినందనీయమన్నారు. మొదటి బహుమతి గూడూర్ టీం సభ్యులకు 20 వేలు, రెండవ బహుమతి సుద్దాల టీం సభ్యులకు 12 వేలు, బెస్ట్ ఆఫ్ ది టీం జాజిరెడ్డిగూడెం కు 6 వేలు, ట్రోఫీలు, షీల్డ్‌లు విజేతలకు అందించడం జరిగింది.అనంతరం బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి మాట్లాడుతూ యువత ఉదయం నుంచి నిత్య జీవితంలో పని వత్తిడి, చదువుల వలన క్రీడలకు దూరం అవుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పల్లా భార్గవి, బస్వ సావిత్రి, మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్, వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్ రెడ్డి, సర్పంచ్ మల్లిపెద్ది శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ మేడ కళ్యాణి, పీఏసిఎస్ చైర్మన్ లింగాల రమేష్ రెడ్డి, పీఏసిఎస్ డైరెక్టర్ కొత్త జలంధర్ రెడ్డి,ఇరుకుల సతీష్, ఏఎంసీ వైస్ మండల రైతు కో-ఆర్డినేటర్ ఈదునూరి నరసింహారెడ్డి, చైర్మన్ అనంతోజు కృష్ణమూర్తి, డైరెక్టర్లు తాటి నరసింహ, మైదం జోగేష్, గ్రంథాలయ డైరెక్టర్ కారుపోతుల బిక్షపతి, ఎస్సి సెల్ మండల కార్యదర్శి పల్లెర్ల నవీన్, మండల సీనియర్ నాయకులు జోగు సోమ నరసయ్య, కొల్లూరు సోమన్న, ఆలకుంట్ల యాదగిరి పాల్గొన్నారు.